99రోజుల తెలంగాణ ప్రజాకళకు విశేష స్పందన : ఏనుగు నరసింహారెడ్డి

రవీంద్రభారతి, మే 27 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజాకళ శీర్షికన ఏప్రిల్ 1నుండి నిర్విరామంగా జరుగుతున్న 99 రోజుల ప్రతిష్టాత్మక సాంస్కృతిక కళారూపాల ప్రదర్శనల్లో భాగంగా 55రోజులుగా నిర్విరామంగా రవీంద్రభారతి ప్రాంగణంలోని పాల్కురికి సోమన్న (ఘంటసాల) కళావేదికలో వివిధ తెలంగాణ కళా సాంస్కృతిక మహోత్సవాలలో భాగంగా తెలంగాణ ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు, కళలకు పట్టంకడుతూ వివిధ కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు కళాభిమానులు, ఆహుతుల విశేష స్పందన అందుకోవడంతోపాటు తన్మయుల్ని చేస్తూ ఉర్రూతలూగిస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. నేటి మహిళా కళాకారుల ప్రతిష్టాత్మక ప్రదర్శనలో బుధవారం రాత్రి నాగసింధు హరికథా గానం శ్రావ్యంగా. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బాలుప్రసాద్, రేలారే ప్రసాద్‌ల సామాజిక చైతన్య గీతాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. అలాగే స్రవంతి బృందం జానపద నృత్యాలు

మహిళల కళాప్రదర్శనల్లో ఒక దృశ్యం

ఉర్రూతలూగించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్న అగ్రికల్చర్ కమిషన్ సభ్యుడు భవానిరెడ్డి, డా. ఏనుగు నరసింహారెడ్డిలు శాఖ సీనియర్ అసిస్టెంట్ హేమలత తదితరులతో కలిసి నేటి కళాప్రదర్శనల్లో పాల్గొన్న మహిళలను ఘనంగా సత్కరించి అభినందించారు. సభకు విద్యానందచారి, సోనిలు వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.

వానోస్తే పవర్ కట్..!

-చెట్ల కొమ్మలు తగిలి ట్రిప్పవుతున్న ఫీడర్లు

-సమాచారం ఇవ్వకుండా మరమ్మతులు

-గంటలకొద్దీ అంతరాయాలపై స్థానికుల ఆగ్రహం

-ఒక్కరాత్రిలోనే 8130 ఫిర్యాదులు



హైదరాబాద్, మే 27,ప్రభాతవార్త:
నగరంలో వర్షం కురిస్తే చాలు.. విద్యుత్‌సరఫరాలో తీవ్ర అంతరాయాలు ఏర్పడుతున్నాయి. విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తగిలి తరుచూ ఫీడర్లు ట్రిప్పవుతున్నా సిబ్బంది పట్టించుకోవడం లేదు. ట్రాన్స్‌ఫార్మర్లలో సాంకేతిక సమస్యలు తలెత్తినా,ఫీడర్లు ట్రిప్పయినా క్షేత్ర స్థాయి సిబ్బంది స్పందించకపోవడంతో గంటల కొద్దీ విద్యుత్‌సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయి. గాలిలేక లేకపోయినా విద్యుత్‌సరఫరా నిలిచిపోతుందంటూ పలుప్రాంతాల్లో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్ పరిధిలో బుధవారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి చాలాచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయమేర్పడింది. అర్ధరాత్రి సమయంలో కరెంట్ పోవడంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వివిధ వేదికల ద్వారా తమ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని ఫిర్యాదుచేశారు. వర్షం కారణంగా పలుచోట్ల ఫీడర్లు ట్రిప్ అయ్యాయని విద్యుత్ అధికారులు చెప్పారు. మంగళవారం అర్ధరాత్రి టీజీఎస్పీడీసీఎల్ పరిధిలోని 20 సర్కిళ్లలో అంటే గ్రేటర్లోని పది సర్కిళ్లు కలుపుకుని ఒక్కరాత్రిలోనే 8130 ఫిర్యాదులు వచ్చాయని వారు పేర్కొన్నారు. అందులో అధికంగా గ్రేటర్ పరిధిలోనే ఉన్నాయని తెలుస్తుంది. విద్యుత్ అంతరాయాలకు సంబంధించి గ్రేటర్ పరిధిలోని మేడ్చల్లో 1370 ఫిర్యాదులు రాగా, రాజేంద్రనగర్లో 1275, సెంట్రల్లో 1055, సౌత్ సర్కిల్లో 848, సికింద్రాబాద్లో 1107, సంగారెడ్డిలో 832, బంజారాహిల్స్లో 448, సరూర్నగర్లో 235, హబ్సిగూడలో 225 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. వీటిలో 38శాతం ఫిర్యాదులను అరగంటలోనే పరిష్కరించగా మిగతావాటిలో కొన్నిటికి రెండు నుంచి మూడు గంటలు పట్టిందని, మరికొన్నిటికి కొంత ఎక్కువ సమయం పట్టినట్లుగా వారు పేర్కొన్నారు.ఈ రిపోర్ట్ ప్రతి అరగంటకు మారుతుండగా బుధవారం ఉదయం ఆరుగంటలకు 8088 ఫిర్యాదులు నమోదు కాగా మంగళవారం ఎక్స్ ద్వారా 84, 1312 టోల్ ఫ్రీనెంబర్ ద్వారా 3980, యాప్ ద్వారా 2788, వెబ్ నుంచి 145, వాట్సప్ చాట్ బాట్ ద్వారా 103 ఫిర్యాదులు మొత్తం 7080 ఫిర్యాదులు వచ్చాయని ఎస్పీడీసీఎల్ గ్రీవెన్స్ రిపోర్ట్‌లో పేర్కొన్నారు. ఇదిలాఉంటే ఎస్పీడీసీఎల్ పరిధిలోని అన్ని సర్కిళ్లలో మొత్తం 730 ఫీడర్లు దెబ్బతినగా వాటిలో జీహెచ్ఎంసీ పరిధిలో 25 ఉన్నాయి. జోన్ల వారీగా చూస్తే రంగారెడ్డి జోన్లో 58, మేడ్చల్ 100, మెట్రోజోన్లో 18, వికారాబాద్లో 51 ప్రాంతాల్లో అంతరాయమేర్పడింది.

ఇష్టానుసారంగా మరమత్తులు...

ఏప్రాంతంలోనూ విద్యుత్ మరమత్తులు చేయాలన్నా ఆయాప్రాంతాల ప్రజలకు ముందుగా సమాచారం అందించాలి. అయితే నగరంలో అలాంటి పరిస్థితులు ఎక్కడా కనిపించడం లేదు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ మరమత్తులు పేరిట గంటల కొద్దీ పవర్‌కట్ చేస్తున్నారు. రాజేంద్రనగర్,సైబర్‌సిటీ, సికింద్రాబాద్, హైదరాబాద్ సౌత్, సెంట్రల్,మేడ్చల్ సర్కిళ్ల పరిధిలో చిరు జల్లులు కురిసినా విద్యుత్‌సరఫరాలో అంతరాయం తలెత్తడంతో స్థానికులు తీవ్ర ఆసౌకర్యానికి గురవుతున్నారు. రాత్రి సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోతే టోల్ ఫ్రీనెంబర్ 1912కు ఫోన్‌చేసినా ఎంగేజ్ వస్తోందని స్థానిక కార్యాలయాల్లో సిబ్బంది ఫోన్లు పక్కన పెట్టేస్తున్నా ర్నని ఆయా ప్రాంతాల్లోని ప్రజలు విమర్శిస్తున్నారు. వర్షం పడిన ప్రతిసారి మాదునాలుగువేల ఫిర్యాదులు అందుతున్నాయి.ఎఫ్ఓసి సిబ్బంది రాత్రిళ్లు పోన్లు స్విచ్ఛాఫ్ చేస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

మూడు కార్పొరేషన్‌లకు రూ.1,686.39కోట్లు

-ప్రాపర్టీ ట్యాక్స్ బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

-ఉత్తర్వులు జారీచేసిన మున్సిపల్,అర్బన్‌డెవలప్‌మెంట్ శాఖ

హైదరాబాద్, మే 27,ప్రభాతవార్త:
నగర పరిధిలో ప్రభుత్వ ఆస్తులపై పెండింగ్‌లో ఉన్న ప్రాపర్టీ ట్యాక్స్ బకాయిల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం 2,217 ప్రభుత్వ ఆస్తులకు సంబంధించిన అసలు పన్ను, వడ్డీ కలిపి సుమారు 5,864 కోట్ల బకాయిలు ఉండగా, ప్రభుత్వం వన్ టైం సెటిల్ మెంట్ (ఓటీఎస్) విధానంలో వడ్డీ, పెనాల్టీలపై 100 శాతం మాఫీ ప్రకటించింది. దీంతో అసలు పన్నురూ.1,686.39 కోట్లను మాత్రమే చెల్లించేందుకు ఆమోదం తెలిపింది. ఈ మొత్తాన్ని మూడు మున్సిపల్ కార్పొరేషన్లకు చెల్లించడానికి పరిపాలన మంజూరు ఇస్తూ మున్సిపల్, అర్బన్ డవలప్ మెంట్ శాఖ బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. జీహెచ్ఎంసికి 1,585.41, సిఎంసి 24.41, ఎంఎంసి 76.11 కోటాయించనుంది. నీలోఫర్ ఆస్పత్రి, ఉస్మానియా ఆస్పత్రి, ప్రజాభవన్, సచివాలయం, తదితర ప్రభుత్వ భవనాలకు సంబంధించిన ఆస్తిపన్ను బకాయిలు సైతం క్లియర్ అయినట్టు అధికారులు చెబుతున్నారు. జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ పరిధిలోని ప్రభుత్వ ఆస్తులకు సంబంధించి, 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను వన్ టైమ్ సెటిల్మెంట్ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం రూ.5,864.92కోట్ల బకాయిలకుగాను వడ్డీ, పెనాల్టీ మాఫీ తర్వాత మూడు కార్పొరేషన్లకు రూ.1,686.39కోట్లను ఆర్థిక శాఖ ద్వారా ప్రభుత్వం ఏడా దిలోపు సర్దుబాటు చేయాలని నిర్ణయించిం

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి : సిపి సుమతి

నేరేడ్ మెట్, మల్కాజిగిరి కమిషనరేట్ , మే 27 ,ప్రభాతవార్త :
మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో ప్రజల భద్రత, సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించిన"మీ సురక్ష" కార్యక్రమం ప్రజల్లో విశేష స్పందనను రాబట్టింది. నేరేడ్మెట్ పోలీసుల ఆధ్వర్యంలో సాయినాథపురంలోని ప్రశాంత్ గార్డెన్‌లో నిర్వహించిన ఈ అవగాహన సమావేశానికి పలు కాలనీలు, అపార్ట్‌మెంట్‌లకు చెందిన మహిళలు, యువత అధిక సంఖ్యలో హాజరయ్యారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజిగిరి కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీమతి బి. సుమతి, ఐపీఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు."మీ సురక్ష" యాప్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను వేగంగా సంప్రదించవచ్చని, మహిళల భద్రత కోసం యాప్‌లో పలు ప్రత్యేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.అజ్ఞాత ఫోన్ కాల్స్, ఫేక్ లింకులు, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సీపీ సూచించారు. వ్యక్తిగత బ్యాంకు వివరాలు, ఓటీపీలు ఎవరికీ

తెలియజేయవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని నేరేడ్మెట్ ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ సుధాకర్, ఏసీపీ యాదగిరి రెడ్డి, సైబర్ క్రైమ్ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

-పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- శిథిలావస్థ భవనాలు, పలు ప్రభుత్వ భూముల పరిశీలన

మలక్ పేట కాలడేరా లోని ప్రభుత్వ క్వార్టర్ల సముదాయాలను పరిశీలిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అజహారుద్దీన్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే అహ్మద్ బలాల తదితరులు

మలక్ పేట, మే 27, ప్రభాతవార్త:
పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం హైదరాబాద్ జిల్లా పరిధిలోని అంబర్ పేట మండలం మలక్ పేట కాలడేరా లోని ఆర్ అండ్ బి కాలనీ, సైదాబాద్ మండలం మలక్ పేట బి బ్లాక్స్ ప్రభుత్వ క్వార్టర్ల సముదాయాలు, ఆసిఫ్ నగర్ మండలం జియాగూడలో పోలీస్ క్వార్టర్స్, మంగార్ బస్తి లోని వాంబే కాలనీ, నాంపల్లిలోని రెడ్ హిల్స్ లో గల ఖాళీ స్థలం, శిథిలావస్థలో ఉన్న పోలీస్ క్వాటర్స్, అదే విధంగా గోల్కొండ మండలం ఫలక్నుమా లో గల 2బిహెచ్కె డిగ్నిటీ కాలనీ ప్రాంతంలో గల ఖాళీ స్థలాన్ని హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజహారుద్దీన్, శాసనసభ్యులు అహమ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, మాజిత్ హుస్సేన్ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సందర్శించి పలు ప్రాంతాలను పరిశీలించారు. ముఖ్యంగా శిథిలావస్థలో ఉన్న భవనాలు అలాగే ప్రభుత్వ భూములను వేగవంతంగా మ్యాపింగ్ చేసి ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శిథిలావస్థ భవనాల్లో నివాసముంటున్న కుటుంబాలతో ఆయన మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాబోయే కొద్ది రోజుల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో తొలి విడత గృహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నామని, వచ్చే జూన్ ఒకటో తేదీన తొలి విడత ప్రారంభమవుతుందని, అనంతరం రెండో విడత కూడా అమలు చేయటం జరుగుతుందని పేర్కొన్నారు. తొలి విడతలో 4.5 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లు మంజూరు చేయనున్నామని స్పష్టం చేశారు.పట్టణ ప్రాంతాల్లో కూడా తొలి విడతలో ఒక లక్ష ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. అందుకు సంబంధించిన అన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అర్బన్ కోర్ ఏరియాల్లో లక్ష ఇళ్ల నిర్మాణాన్ని కవర్ చేసేలా ప్రాజెక్టు రూపకల్పన జరుగుతోందని అన్నారు.అలాగే వచ్చే సంవత్సరం కూడా ఇదే విధంగా అర్హులైన పట్టణ పేదలకు, ఇళ్ల స్థలం లేని నిరుపేద కుటుంబాలకు గృహాలు అందించే కార్యక్రమాన్ని కొనసాగించాలని ప్రభుత్వం సంకల్పించిందని పేర్కొన్నారు. గత పదేళ్ల ప్రభుత్వ కాలంలో పేదలు జీవనోపాధి కోసం నివసించే ప్రాంతాల్లో కాకుండా ఇతర ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టడంతో పేదలు జీవనోపాధిని కోల్పోయారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యక్షంగా పరిస్థితులను పరిశీలించిన అనంతరం, భూమి విలువ ఎంత ఉన్నా అది ముఖ్యం కాదని, పేదవారి ఆత్మగౌరవమే ముఖ్యమని భావించి, కోర్ అర్బన్ ప్రాంతాల్లోనే ప్రభుత్వ భూములలో ఇళ్ల నిర్మించాలని నిర్ణయించిందని వివరించారు.ఈ నేపథ్యంలో రాబోయే కొద్ది రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పట్టణ ప్రాంతాల్లో లక్ష ఇళ్ల నిర్మాణ కార్యక్రమానికి శంకుస్థాపన కూడా నిర్వహించనున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి,ఇంచార్జ్ డిఆర్ఓ శ్రీధర్, హౌసింగ్ పీడీ అశోక్ చక్రవర్తి, ఆర్డీవో రామకృష్ణ, సంబంధిత మండలాల తాసిల్దార్లు, జిహెచ్ఎంసి,హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

నేడు సీఎం చేతుల మీదుగా ఎన్టీఆర్ కాంస్య విగ్రహావిష్కరణ

- మైత్రివనం కూడలిలో కొనసాగుతున్న ఏర్పాట్లు

అమీర్‌పేట కూడలిలో ఏర్పాటుచేయనున్న కాంస్య విగ్రహం

జూబ్లీహిల్స్, మే 27, ప్రభాతవార్తః
తెలుగుజాతి ఖ్యాతిని దశదిశలా చాటిన విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం అమీర్‌పేట లోని మైత్రివనం కూడలిలో ఏర్పాటుచేస్తున్న ఎన్టీఆర్ కాంస్య విగ్రహం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ఈ నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు ప్రభుత్వం సర్వాంగ సుందరంగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 28న అమీర్‌పేటలోని మైత్రివనం కూడలిలో తెలంగాణ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ విగ్రహాన్ని లాంఛనంగా ఆవిష్కరించనున్నారు. రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్ల గడిచిన తర్వాత హైదరాబాద్‌లో ఏర్పాటవుతున్న తొలి ఎన్టీఆర్ విగ్రహం ఇదే కావడం విశేషం.13 అడుగుల ఎత్తుతో ఈ కాంస్య విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటుచేయనున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటకు చెందిన ప్రముఖ శిల్పి, కళారత్న డి. రాజ్‌కుమార్ ఉడయార్ రెండు నెలలపాటు శ్రమించి ఈ అద్భుత కాంస్య విగ్రహానికి రూపకల్పన చేశారు. కాగా ఈ విగ్రహాన్ని కాట్రగడ్డ రమేష్ అందించారు. ఈ కూడలికి ఎన్టీఆర్ సర్కిల్‌గా నామకరణం చేయాలనే డిమాండ్లు ఇప్పటికే ముందుకొచ్చాయి. ఎన్టీఆర్ విగ్రహానికి సంబంధించిన పనులను ఇప్పటికే రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ బండి రమేష్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ తదితరులు ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నారు.

ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, గడ్డం వెంకటస్వామి, మహ్మద్ అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్, బండి రమేష్ తదితరులు ముఖ్యఅతిథులుగా విచ్చేయనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు ఇప్పటికే స్పష్టం చేశాయి. మరోవైపు ఈ కార్యక్రమాన్ని పండుగల చేసుకొనేందుకు కమ్మ సంఘాలు సైతం పెద్దఎత్తున తరలిరానున్నాయి.

భూ సమస్యలను పరిష్కరించండి

-సిఎం రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భేటి

అత్తాపూర్ మే27,ప్రభాతవార్త :
ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్‌లో సీఎం రేవంత్ రెడ్డితో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భేటి అయ్యారు.ఈ సందర్భంగా శంషాబాద్ మండలంలోని బహదూర్‌గూడ,ఫున్సిమియా గూడా గ్రామాల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూముల సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సిఎంకు వినతిపత్రాన్ని సమర్పించారు.ఎమ్మెల్యే విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి అత్యంత సానుకూలంగా స్పందించారు. ఈ భూ సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలుగా వెంటనే రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ఆధ్వర్యంలో ఈసమస్యను సమగ్రంగా సమీక్షించి, పూర్తి స్థాయిలో పరిష్కరించాలని అధికారులను సూచించారు.తమ ప్రాంత ప్రజల సమస్యపై తక్షణమే స్పందించి, సానుకూల నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

సొంత అన్న హత్య కేసులో తమ్ముడు,స్నేహితుడు అరెస్ట్

విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న రెయిన్ బజార్ సిఐ నేతాజి

చార్మినార్,మే 27 ప్రభాతవార్త : కుటుంబ తగాదాలు,ఆస్తి పంపకాల విషయంలో జరిగిన గొడవలో సొంత అన్ననుహత్యను చేసిన తమ్ముడుతో పాటు అతనికి సహకరించిన మరో వ్యక్తిని రెయిన్‌బజార్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను రెయిన్‌బజార్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌నేతాజి విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.పాతబస్తీ యాకుత్‌పురలోని చోటాపూల్ ప్రాంతానికి చెందిన హబీబ్ పాషా అలియాస్ సమీర్ (27) మహ్మద్ ఫారూఖ్ పాషా (21) ఇద్దరు అన్న దమ్ములు.అన్నదమ్ములిద్దరు రోటీ మేకర్లు.కాగా సోదరుల మధ్య గత కొంత కాలంగా కుటుంబ తగాదాలు,ఆస్తి పంపకాల విషయంలో గొడవలు జరుగుతున్నా.ఈ నేపథ్యంలో నే ఈ నెల 24వ తేదీ ఆదివారం సాయంత్రం తమ్ముడు మహ్మద్ ఫారూఖ్ పాషా బండ్లగూడ ప్రాంతానికి చెందిన రోటీ మేకర్ షేక్ అబ్దుల్ కరీం అలియాస్ అర్షాద్‌తో కలిసి సొంత అన్న మహ్మద్ హబీబ్ పాషాపై కత్తితో దాడి చేశాడు.ఈ సంఘటనలో హబీబ్ ఫాషా సంఘటనలో స్థలంలోనే మృతి చెందాడు.నిందితులు మహ్మద్ ఫారూఖ్ పాషా,అతనికి సహకరించిన షేక్ అబ్దుల్ కరీం అలియాస్ అర్షాద్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసును రెయిన్ బజార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బక్రీద్ పండుగ సందర్భంగా పాతబస్తీలో గట్టి పోలీస్ బందోబస్తు

-మీరాలం ఈద్గాలో జరగనున్న ప్రార్థనలు .. ట్రాఫిక్ మళ్లింపు

-జిహెచ్ఎంసి,వాటర్ వర్క్స్,విద్యుత్ విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాట్లు

పాతబస్తీలో పర్యటిస్తున్న రాజేంద్రనగర్ జోన్ డిపిసి శ్రీనివాస్

చార్మినార్,మే 27 ప్రభాతవార్త :
బక్రీద్ పండుగ సందర్భంగా హైదరబాద్ పాతబస్తీలో పటిష్టమైన భద్రతా ఏర్పాటు చేశారు.ముస్లింలు గురువారం బక్రీద్ పండుగను ఎంతో ఘనంగా నిర్వహించనున్నారు.సాలార్‌జంగ్ మ్యూజియంరహదారి,కిల్వత్ గ్రౌండ్, మొగల్‌పుర,కిషన్‌బాగ్,జహానుమా,తాడ్‌బన్‌తో పాటు పలు ప్రాంతాలలో ప్రత్యేక టెంట్‌లు ఏర్పాటు చేసి వ్యాపారులు మేకలు,గొర్రెలు విక్రయించారు. ధరలు విపరీతంగా పెరిగినప్పటికి బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలు మేకలు.గొర్రెలు ఖరీదు చేశారు.హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న చారిత్రక మీరాలం ఈద్గాలో వేలాది మంది ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు.మీరాలం ఈద్గాలో జిహెచ్ఎంసి,వాటర్ వర్క్స్,విద్యుత్ శాఖలకు చెందిన అధికారులు ఎటువంటి ఇబ్బందులు లేకుండ అన్ని ఏర్పాట్లు చేశారు.చారిత్రక మీరాలం ఈద్గాలో జరగనున్న ప్రార్థనలు సందర్భంగా ట్రాఫిక్ పోలీసు అధికారులు ట్రాఫిక్‌ను వేరే ప్రాంతాలు మీదుగా మళ్లిస్తున్నారు.హైదరాబాద్ పాతబస్తీతో పాటు శివారుప్రాంతాలు నుంచి చారిత్రక మీరాలం ఈద్గాలో ప్రార్థనలు చేయటానికి వేలాది మంది ముస్లిం సోదరులు హాజరుకానున్నందున రాజేంద్రనగర్ జోన్ డిసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.రాజేంద్రనగర్ జోన్ డిసిపి శ్రీనివాస్,ఫలక్‌నుమా ఏసిపి ఎంఎ జావిద్ బక్రీద్ పండుగ సందర్భంగా పాతబస్తీ రంనాస్‌పురతో పాటు పలు ప్రాంతాలలో పర్యటించి శాంతి భద్రతలను పర్యవేక్షించారు.విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండ అన్ని చర్యలు తీసుకున్నామని టిజిఎస్‌పిటిసిఎల్ మీరాలం ఏడిఈ వెంకటేష్ గౌడ్ తెలిపారు.ప్రత్యేకంగా మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశామని ఆయన తెలియజేశారు.

బస్తి దవాఖానను సందర్శించిన మాజీ కార్పొరేటర్

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న మాధవరం రంగారావు

కెపిహెచ్‌బి కాలనీ, మే 27, ప్రభాతవార్త

శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వర్ నగర్‌లో ఉన్న బస్తీ దవాఖానాను మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందుబాటులో ఉండేలా బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశారనీ, గతంలో ఈ దవాఖానాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సుమారు 60 రకాల వైద్య పరీక్షలు నిర్వహించేవారని అన్నారు. అలాగే అక్కడ పనిచేసే డాక్టర్లు, నర్సులు ఇతర సిబ్బందికి సకాలంలో జీతాలు చెల్లించేవారని అన్నారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బస్తీ దవాఖానాల వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. ప్రజలకు అందుబాటులో ఉండే 60 రకాల పరీక్షల్లో ప్రస్తుతం కనీసం 20 రకాల పరీక్షలు కూడా నిర్వహించడం లేదని ఆరోపించారు. రేవంత్ సర్కార్ వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నామని గొప్పగా చెబుతున్నప్పటికీ, ఇక్కడ పరిస్థితి మాత్రం భిన్నంగా ఉందన్నారు. గత నాలుగు నెలలుగా డాక్టర్లు, నర్సులు ఇతర సిబ్బందికి జీతాలు అందక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అయినప్పటికీ వారు తమ విధులను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ బాధ్యతాయుతంగా సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎర్ర లక్ష్మయ్య, ఆంజనేయులు, బాబు, శ్రీధర్, రాంబాబు, బీమ్, బాలయ్య, తిరుపతి రావు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు జోరుగా చేయాలి..

బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు సమావేశంలో మాట్లాడుతున్న పరిశీలకులు నరేందర్‌గౌడ్

గోషామహల్, మే 27ప్రభాతవార్త: బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా కోఠిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించారు. గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ సభ్యత్వనమోదు పరిశీలకులునరేందర్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ సారథ్యంలో తెలంగాణలోఅనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి బడుగు బలహీన వర్గాలకు అందచేసిన ఘనత పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్‌కు దక్కుతుందన్నారు. కలిసికట్టుగా బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు చురుకుగాచేపట్టాలన్నారు. గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఆర్వీమహేందర్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అత్యధిక బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న వ్యతిరేక విధానాలను కూడా సభ్యత్వ నమోదులో ప్రజలకు వివరిస్తామన్నారు. అన్ని డివిజన్‌లలో కలిసి కట్టుగా బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ సీనియర్ నాయకులు మునుకుంట్ల ఆనంద్‌కుమార్‌గౌడ్, గడ్డంశ్రీనివాస్ యాదవ్, బిజ్జని శ్రీనివాస్‌లు తమ అభిప్రాయాలను వివరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా నాయి బ్రహ్మణుల జన సంస్థ వార్షికోత్సవం..

నాయిబ్రహ్మణులను సన్మానించిన దృశ్యం

అఫ్జల్‌గంజ్, మే 27ప్రభాతవార్త:

నాయి బ్రహ్మణులు సంఘటితంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని భారత ప్రభుత్వ ఆయుష్‌ఆఫ్ మినిస్ట్రీ సిసిఎం సభ్యులు డాక్టర్ సారంగపాణి అన్నారు. హన్‌మాన్‌టేకిడిలోని బిసి సాధికారత భవన్‌ఆడిటోరియంలో నాయిబ్రహ్మణ జనసంస్థ 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ విభాగాల్లో ప్రతిభావంతులైన పలువురిని పురస్కారాలు అందచేసి సన్మానించారు. ఈకార్యక్రమంలో నాయి బ్రహ్మణజన సంస్థ అధ్యక్షులు, ఎం.శ్రీధర్, ఉపాధ్యక్షులు డాక్టర్ సునీల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి జి.నవనీత (సైకాలజిస్టు), కార్యదర్శి సుధాకర్, సీతారామాలయ ట్రస్ట్ చైర్మన్ ముత్యాల గోవింద్‌రాజు, ప్రొఫెసర్ సావిత్రి, మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు దుర్గారాణి, టిఎస్ఎఫ్ ఫౌండర్ చైర్మన్‌జంపాల రాజేష్, మోతే గోపాల కృష్ణ తదితరులను పురస్కారాలను అందచేసి సన్మానించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

తెలుగు జాతి కీర్తిని జాతీయ స్థాయిలో నిలిపిన ఎన్‌టిఆర్

కార్యక్రమంలో పాల్గొన్న శాసన మండలి ప్రతి పక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి

చిక్కడపల్లి మే 27 (ప్రభాతవార్త) :

విలక్షణ పౌరాణిక పాత్రలతో చిత్ర పరిశ్రమలో ఉత్తమ నటుడిగా పేద బడుగు వర్గాల సంక్షేమం కోసం ప్రజల ముఖ్యమంత్రి గా పథకాలు అమలు చేసిన యెన్ టి ఆర్ తెలుగు జాతి కీర్తిని జాతీయ స్థాయిలో నిలిపారని శాసన మండలి ప్రతి పక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి కొని యాడారు. బుధవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో అధ్యక్షుడు కళా వి ఎస్ జనార్ధన మూర్తి అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ స్థాపకుడు పూర్వ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు జయంతి సభ జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ క్రమశిక్షణ పట్టుదల కలిగిన యెన్ టి ఆర్ దేశ రాజకీయాలు లో కీలక పాత్ర పోషించారు అని చెప్పారు ఆయన తన పట్ల ఎంతో అభిమానం చూపారని తనకి శాసన సభ సభ్యునిగా పోటీ చేసే అవకాశం తొలి సారి ఆయనే కల్పించిన మహానుభావుడు అని వివ రించారు గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై సాహితీ కిరణం సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు, సంఘ సేవకులు నైషధం సత్యనారాయణ భవాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో పిఎంయు విధానం రద్దు చేయాలి

-తెలంగాణ రాష్ట్ర గురుకుల కాంట్రాక్టర్స్ అసోసియేషన్

ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న నర్సింహారావు, విజయ్‌కుమార్, కృష్ణారెడ్డి, వెంకటేష్ తదితరులు

హైదరాబాద్, మే 27,ప్రభాతవార్త:

తెలంగాణ వ్యాప్తంగా గురుకులాలు, సంక్షేమ హాస్టల్ లో నిత్యావసర సరుకుల సరఫరాకు ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ నిబంధనను వెంటనే తొలగించాలని తెలంగాణ గురుకుల కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారావు కోరారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విధానాన్ని అవలంబించడం ద్వారా కాంట్రాక్టర్లకే కాకుండా విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. స్థానిక కాంట్రాక్టర్లు సరఫరా చేయడం వల్ల నిత్యావసర సరుకులు పరిశుభ్రంగా, తాజాగా ఉండే అవకాశం ఉండి విద్యార్థుల ఆరోగ్యాలు కూడా మెరుగుపడతాయన్నారు. పిఎంయు విధానం ద్వారా సరఫరాను చేపడితే పెద్ద మొత్తంలో కాంట్రాక్టర్లు సరఫరా చేయడం వల్ల నిత్యవసర సరుకులు కుళ్లిపోయి పాడైపోవడం, వినియోగానికి అనువుగా ఉండకపోవడం వల్ల విద్యార్థుల ఆరోగ్యాలు పాడయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. తెలంగాణలో హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచితే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కీర్తించామని, ఇటువంటి నిబంధనలు పెట్టడం ద్వారా చిన్న కాంట్రాక్టర్ల పొట్ట కొట్టడం సరికాదన్నారు. పియుసి నిబంధనలను సవరించడం అంటే కేవలం కాంట్రాక్టర్లకే ప్రయోజనం కాదని విద్యార్థుల ఆరోగ్యల విషయాన్ని కూడ పరిగణలోకి తీసుకోవాలని కోరారు. పండ్లు, పాలు, కాయకూరలు వంటి సరఫరాను గతంలో మాదిరిగానే స్థానిక కాంట్రాక్టర్లకు అప్పంగించి గురుకులాలు, సంక్షేమ హస్టళ్ల విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, కార్యదర్శులు కృష్ణా రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్, హరిప్రసాద్, నవీన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జలమండలి ఉద్యోగ, కార్మికులకు సామాజిక భద్రత కల్పించడమే ధ్యేయం : రాజి రెడ్డి

: ప్రసంగిస్తున్న మొగుళ్ళ రాజి రెడ్డి

చిక్కడపల్లి మే 27 (ప్రభాతవార్త) : జలమండలిలో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికులకు సామాజిక భద్రత కల్పించడం తోపాటు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పిస్తామని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు, తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం బాగ్ లింగం పల్లి, వివిస్టి యూనియన్ కార్యాలయం భావన సముదాయంలో దాదాపు 800 మంది జలమండలి పర్సనల్ అడ్మినిస్ట్రేషన్ , ఫైనాన్స్, అకౌంట్స్ విభాగాల ఉద్యోగులు సమావేశమై ఐఎన్‌టీయూసీ అనుబంధ తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ కు ఐక్యతతో మద్దతు తెలిపి యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి ను భారీ మెజారిటీ తో గెలిపిస్తామని ప్రకటించారు. ఉద్యోగుల హక్కుల కోసం, కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు మొగుళ్ళ రాజిరెడ్డి నని, మా సంపూర్ణ మద్దతు ఆయనకే ఉంటుందని" స్పష్టం చేశారు. అలాగే తమ శాఖలకు సంబంధించిన పెండింగ్ సమస్యలు, ప్రమోషన్లు, సిబ్బంది కొరత, సంక్షేమ అంశాలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా మొగుళ్ళ రాజిరెడ్డి మాట్లాడుతూ జలమండలి ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారమే నా మొదటి ప్రాధాన్యత అని, ప్రతి ఉద్యోగి గౌరవం, హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతానని, ఉద్యోగుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ జలమండలిలో బలమైన నాయకత్వాన్ని అందిస్తాను అని హామీ ఇచ్చారు. జూన్ 6 న జరిగే జలమండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ త్రిశూలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఉద్యోగులను మొగుళ్ళ రాజిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ అధ్యక్షులు కే రాజ్ రెడ్డి, టి.జె.ఎం.ఈ.యు ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రాజ్ నేతలు ఈ.చంద్రశేఖర్, బి. మహేష్, సైద్ అక్తర్ అలీ, కె.ఆనంద్ రెడ్డి, బి.శంకర్ ప్రకాష్, బి.నర్సింగ్ రావు, వినోద్ గౌడ్, పాల్గొన్నారు..

రైతులను కేంద్ర ప్రభుత్వం మరోసారి మోసం చేసింది

నారాయణగూడ చౌరస్తాలో మద్దతు ధర కాఫీలను దగ్ధం చేస్తు_న్న ఎస్‌కెఎం నాయకులు

సైఫాబాద్, మే 27 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించకుండా నామ మాత్రంగా పెంచి రైతులను దగా చేసిందని, దీనిని సవరించి రైతులకు మిగులు ఉండే విధంగా మార్చేంత వరకు ఐక్యంగా ఉద్యమిస్తామని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) రాష్ట్ర కన్వీనర్లు హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం నారాయణగూడ చౌరస్తాలో మద్దతు ధర కాఫీలను వారు దగ్ధం చేసి మాట్లాడారు. కన్వీనర్లు తీగల సాగర్, పశ్యపద్మ, బి.రాము, మామిడాల భిక్షపతి, వి.నాగిరెడ్డి, జక్కుల వెంకటయ్య, రవీందర్‌గౌడ్, విజయ్ మాట్లాడారు. 2026 ఖరీఫ్‌కు సీజన్‌కు సంబంధించిన కనీస మద్దతు ధరలను (ఎంఎస్‌పి) నాయమాత్రంగా పెంచుతున్నట్లుగా ప్రకటించడం ద్వారా బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి దేశ రైతులను మోసం చెసిందని ధ్వజమెత్తారు. విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు, డీజీల్, పెట్రోల్, విద్యుత్, నీరు వంటి సాగు పెట్టుబడి ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం ప్రకటించిన ఈ ఎంఎస్‌పి పెంపు ఏమాత్రం సరిపోదన్నారు. ఎంఎస్‌పిని ప్రకటించడం ద్వారా ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో ఉన్న కేంద్ర ప్రభుత్వానికి ఉన్న రైతు వ్యతిరేక స్వభావం మరోకసారి భయటపడిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ విధానంతో ప్రభుత్వం ప్రకటించిన ఎంఎస్‌పికి కంటే తక్కువ ధరలకు పంటలు అమ్ముకోవలసి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సులకు అనుగుణంగా ఎంఎస్‌పికి చట్టపరమైన హామీని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతుల డిమాండ్ల సాధన కోసం తాము నిరంతరం ఉద్యమిస్తామని హెచ్చరించారు.

శ్రీహరిని అవమానించిన పొంగులేటి దిష్టిబొమ్మ దగ్ధం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్గం చేస్తున్న బిసి నాయకులు

సైఫాబాద్, మే 27 ప్రభాతవార్త: తన తోటి సహచర మంత్రి అయిన వాకిటి శ్రీహరిపై పేపర్లు విసిరి వేసి మనస్థాపనానికి గురిచేసిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తక్షణమే శ్రీహరికి వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు నీల వెంకటేష్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో వేలాది మంది బిసిలతో ఆయన నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆనేక మంది కార్యకర్తలు బుధవారం బషీర్‌బాగ్‌లో పొంగులేటి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర మంత్రులు తరుచు బిసిల పట్ల చులకనభావం చూపిస్తూ దుర్భాషలాడుతూ అవమానించడం పరిపాటి అయ్యిందన్నారు. గత శినివారం నాడు విలేకరుల సమావేశంలో పొంగులేటి వాకిటి శ్రీహరిపై పేపర్లు విసిరి అవమానించారని ఆరోపించారు. దీంతో శ్రీహరి తీవ్ర మనస్తాపానికి గురైనారని విచారం వ్యక్తం చేశారు. బిసిల పట్ల అగ్రకుల మంత్రులు అవమానిస్తే సహించేది లేదని హెచ్చరించారు. బిసిల జోలికి ఎవరైన వస్తే సహించేది లేదని, అగ్రకుల మంత్రులు, ఎమ్మెల్యేలను గ్రామాల్లో తిరగనీయమని హెచ్చరించారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఒక వ్యాపారవేత్త అని ఆయన తన ఆస్తులను కాపాడుకోవడానికే రాజకీయాల్లోకి వచ్చారని ఆరోపించారు. ఇటీవల పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను కూడా కొంత మంది అవమానించారని, ఇలాంటి సంఘటలను సహించబోమన్నారు. శ్రీనివాస్‌రెడ్డి తక్షణమే శ్రీహరికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు సి.రాజేందర్, అనంతయ్య, అంజి, శివకుమార్ యాదవ్, నరేష్‌గౌడ్, శ్రీధర్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలి : టిజెఎంయూ

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్

చిక్కడపల్లి మే 27 (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్ 2వ తేదీన ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ డేట్ ఆఫ్ అపాయింట్‌మెంట్ ఉత్తర్వులు జారీ చేయాలని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. గతంలో సీఎం, రవాణాశాఖామంత్రి సమక్షంలో కార్మిక సంఘాలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. సీఎం హామీ మేరకు అన్ని యూనియన్లు మొదట విలీనమే కావాలని ఆర్టీసీ ఎండీ కి రాతపూర్వకంగా కూడా తెలియజేశాయన్నారు. రవాణాశాఖ మంత్రి యూనియన్ ఎన్నికలనే ముందు నిర్వహిస్తామని చెప్పడం సరైన విధానం కాదని, మంత్రి ఈ నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని ఆయన కోరారు. కార్మిక సంఘాలన్నీ ఇచ్చిన రాతపూర్వక అభిప్రాయం బహుశా మంత్రి దృష్టికి రాలేదేమోనని అభిప్రాయపడ్డారు. ఆర్టీసీలో ఇద్దరు ముగ్గురు నాయకులు కార్మికుల ముందు ఒకటి, వెనుక ఒకటి మాట్లాడుతూ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారని హనుమంతు ముదిరాజ్ మండిపడ్డారు. ఇలాంటి మోసపూరిత విధానాలను సదరు నాయకులు వెంటనే మానుకోవాలని, లేనిపక్షంలో ఆర్టీసీ ఉద్యోగుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం ఇచ్చిన విలీన హామీకి ఇప్పటికే రెండున్నర సంవత్సరాల కాలం గడిచిపోయిందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో మళ్లీ కాలయాపన చేస్తే ప్రభుత్వానికే చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందని, కాబట్టి ముఖ్యమంత్రి గారు తక్షణమే స్పందించి జూన్ 2న విలీన ప్రకటన చేయాలని టీజేఎంయూ తరఫున హనుమంతు ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రిపై బిఆర్ఎస్ నేతల ఫిర్యాదు

మీడియాతో మాట్లాడుతున్న గెల్లు శ్రీనివాస్‌యాదవ్.

జూబ్లీహిల్స్, మే 27, ప్రభాతవార్త:

రెచ్చగొట్టే వ్యాక్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు అనిరుద్ రెడ్డి, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్‌లపై కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ నేతలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ నేత గెల్లు శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో ఈ ఫిర్యాదును అందించారు. అనంతరం ఆయన మీడయాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో పాటు మరికొంత మంది కాంగ్రెస్ నాయకులు ప్రజా సభలు, సమావేశాలు, మీడియా వేదికలలో బెదిరింపు, హింసను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. సోషల్ మీడియాతోపాటు ఇతర వేదికలలో వైరల్ అవుతున్న వీడియోలలో రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారన్నారు. ప్రజల్లో భయాందోళనలు కలిగించడంతో పాటు రాజకీయ విద్వేషాలను రెచ్చగొట్టేలా ప్రసంగాలు ఉన్నాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కొన్ని వ్యాఖ్యలను ఉదహరిస్తూ, అవి చట్టం శాంతి భద్రతలపై ప్రజల్లో ఆందోళన కలిగించేలా ఉన్నాయన్నారు. రాజకీయ విభేదాలు ఉన్న వారిపై బహిరంగ బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఒక పరిశ్రమపై ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడారని, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రత్యర్థులను బెదిరించే విధంగా వ్యాఖ్యలు చేశారన్నారు. ఈ వ్యాఖ్యలు ప్రశాంత వాతవరణాన్ని భంగం కలిగించే విధంగా ఉన్నాయన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధులు పదేపదే హింసాత్మక, బెదిరింపు భాషను ఉపయోగించడం వల్ల రాష్ట్రంలో రాజకీయ వైరం, భయాందోళనలు పెరుగుతున్నాయని ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, వీడియోలు, ఆడియో రికార్డులు, సోషల్ మీడియా పోస్టులు తదితర డిజిటల్ ఆధారాలను సేకరించాలని డిమాండ్ చేశారు. సంబంధిత నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, భవిష్యత్తులో ఇటువంటి రెచ్చగొట్టే ప్రసంగాలను అరికట్టాలని ఆయన కోరారు. ఫిర్యాదు స్వీకరించామని, న్యాయపరమైన సలహా అనంతరం కేసు నమోదును పరిశీలిస్తామని బంజారాహిల్స్ పోలీసులు తెలిపారు.

కూకట్‌పల్లిలో స్నేహితుడి హత్య...

-డబ్బు విషయంలో వివాదం... 24 గంటల్లో కేసును చేదించిన పోలీసులు...

కెపిహెచ్‌బి కాలనీ, మే 27, ప్రభాతవార్త : కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసును కూకట్‌పల్లి పోలీసులు అత్యంత వేగంగా స్పందించి కొద్ది గంటల్లోనే ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశా రు. వివరాల్లోకి వెళితే... ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జంషెడ్ అహ్మద్ ప్రస్తుతం కూకట్‌పల్లిలోని రాజీవ్ గాంధీ నగర్ లో నివాసం ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. అతడు తనతో కలిసి నివసిస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన ముకేష్ కుమార్ ఝాతో కలిసి ట్రాన్స్‌ఫార్మర్ తయారీ కంపెనీలో పనిచేస్తున్నాడు. కాగా మంగళవారం రాత్రి ప్రశాంత్ నగర్‌లో ఇద్దరూ మద్యం సేవిస్తున్న సమయంలో డబ్బుల లావాదేవీల విషయంలో మాటా మాటా పెరిగి తీవ్ర వాగ్వాదా నికి దారితీసింది. ఆగ్రహానికి లోనైన జంషెడ్ అహ్మద్ అక్కడే ఉన్న కిచెన్ కత్తిని తీసుకొని ముకేష్ కుమార్ ఝా ఛాతి భాగంలో పొడవడంతో అతడు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న వెంటనే కూకట్‌పల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా సంఘటనా స్థల పరిసర ప్రాంతాల సీసీటీవీ ఫుటేజ్‌ను సేకరించి పరిశీలించారు. అలాగే ప్రత్యక్ష సాక్షులను విచారించి, సాంకేతిక ఆధారాలను సేకరించగా నిందితుడి ప్రమేయం నిర్ధారితమైంది. పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వేగంగా గాలింపు చర్యలు చేపట్టి నిందితుడు జంషెడ్ అహ్మద్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడు నేరాన్ని ఒప్పుకున్నాడు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు కేసును కూకట్‌పల్లి పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బిజెవైఎం ఉపాధ్యక్షుడిగా సందీప్‌గౌడ్ నియామకం

సికింద్రాబాద్, మే 27 ప్రభాతవార్త:

తెలంగాణ రాజకీయాల్లో యువతకు ప్రాధాన్యత ఇస్తూ భారతీయ జనతా యువమోర్చా (బిజెవైఎం) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సీతాఫల్‌మండికి చెందిన రుద్రగాని సందీప్ గౌడ్ నియమితులయ్యారు. ఈ సంద ర్భంగా రుద్రగాని సందీప్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బిజెవైఎం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్ష పదవిని అప్పగించిన అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. యువత కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం, బీజేపీ సిద్ధాంతాల బలోపేతం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానన్నారు.

రమాబాయి అంబేడ్కర్ వర్ధంతి

రమాబాయి చిత్ర పటం వద్ద నేతలు

అల్వాల్, మే 27 ప్రభాతవార్త: బాబాసాహెబ్ అంబేడ్కర్ సతీమణి మాత రమాబాయి అంబేడ్కర్ వర్ధంతి భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో భక్తి శ్రద్దలుతో జరిగింది. ఓల్డ్ అల్వాల్ అంబేడ్కర్ చౌరస్తా వద్ద రమాబాయి చిత్ర పటానికి పార్టీ నేతలు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాబాసాహెబ్ అడుగుజాడలులో నడుస్తూ ఆయన విజయ గాధలో రమాబాయి పాత్ర కీలకమని పార్టీ కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు సర్కిల్ పార్టీ అధ్యక్షుడు కార్తీక్ గౌడ్, అజయ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రామ్మోహన్ గౌడ్, అజిత్, సాయి, ఉదయ్ ప్రకాష్, పద్మిని, సుజాత, స్రవంతి, ఉష తదితరులు పాల్గొన్నారు.

స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు ఘన నివాళి

నివాళులు అర్పిస్తున్న దీవక్‌జాన్

సికింద్రాబాద్, మే 27 ప్రభాతవార్త: భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి, స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతిని పురస్కరించుకుని నగరంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దీపక్ జాన్ నేతృత్వంలో పలు ప్రాంతాల్లో నివాళులర్పించే కార్యక్రమాలు జరిగాయి. సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని సిసి నగర్, బన్సీలాల్‌పేట్ డివిజన్లతో పాటు అబిడ్స్ జీపీఓ వద్ద ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహాలకు, చిత్రపటాలకు దీపక్ జాన్ పూలమాలలు వేసి ఘనంగా అంజలి ఘటించారు. నవభారత నిర్మాణంలో నెహ్రూ చేసిన సేవలను ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటీకి చెందిన ముఖ్య అధికార ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పెండింగ్ సిసి రోడ్డు,డ్రైనేజీ పనులు చేపట్టండి

-డిఈకి బిఆర్ఎస్ నేతల వినతి



అత్తాపూర్ మే27 ,ప్రభాతవార్త :

పెండింగ్‌లో ఉన్న సిసి రోడ్డు,డ్రైనేజీ పనులు వెంటనే చేపట్టి సమస్యలను పరిష్కరించాలని పలువురు బిఆర్ఎస్ నేతలు డిఈని కోరారు. బుధవారం రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి కార్యాలయంలో డిఈని బిఆర్ఎస్ నేతలు ఎర్రోళ్ల యాదయ్య, సరికొండ దుర్గేష్, వీర్లపల్లి నవీన్ కుమార్, వల్లూరి విజయ్‌లు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గగన్‌పహాడ్ గ్రామంలోని వివేకానంద స్ట్రీట్ వికార్ సెక్షన్ కాలనీలో గత కొద్దిరోజుల నుండి సిసి రోడ్డు,డ్రైనేజీ పనులు పెండింగ్ ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున వెంటనే స్పందించి పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దేవిధంగా విధి దీపాలను కూడా ఏర్పాటు చేయాలన్నారు. సానుకూలంగా స్పందించిన డిఈ సిసి రోడ్డు,డ్రైనేజీ,విధి దీపాల పనులను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

బంజారాహిల్స్‌లో తాగునీటి వృధా..

రూ. 10వేల జరిమానా



బంజారాహిల్స్‌లో తాగునీటిని వృధా చేస్తున్న వ్యక్తి

జూబ్లీహిల్స్, మే 27, ప్రభాతవార్త:

బంజారాహిల్స్‌లో తాగునీటిని వృధా చేస్తున్న ఒక వ్యక్తికి జలమండలి అధికారులు రూ. 10వేల జరిమానా విధించారు. జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి బుధవారం బంజారాహిల్స్‌లో ప్రధాన రహదారిపై వెళ్తున్న క్రమంలో రోడ్ నంబరు 12లోని అరెంజ్ ట్రీ ఫర్నీచర్ షాపుకు సంబంధించిన వ్యక్తి జలమండలి సరఫరా చేసే నీటతో ప్రాంగణాన్ని కడుగుతూ కనిపించాడు. దీంతో ఆగ్రహించిన ఎండీ అశోక్‌రెడ్డి తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగించడం పట్ల హెచ్చరించారు. అతనికి నోటీసు అందించి జరిమానా వేయాలని సబంధిత జలమండలి మేనేజర్‌ను ఆదేశించారు. దీంతో ఆయా వ్యక్తికి రూ. 10వేల జరిమానా విధించారు. జలమండలి సరఫరా చేసే తాగునీటిని వృధా చేయవద్దని, ఇతర అవసరాలకు వినియోగించ వద్దని ఎండి కోరారు. ఎవరైనా ఇలాంటి పనులు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ప్రేమ, పెళ్లి అంటూ మోసగించిన వ్యక్తిపై కేసు నమోదు

జూబ్లీహిల్స్, మే 27, ప్రభాతవార్త:

ప్రేమ, పెళ్లి పేరుతో ఒక యువతిని మోసగించిన యువకుడిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. నిజామాబాద్ ప్రాంతానికి చెందిన యువతి(25) గత మూడు నెలల నుండి బంజారాహిల్స్ రోడ్ నంబరు 12లోని ఎమ్మెల్యేకాలనీలో ఒక రోగికి సహాయకురాలిగా ఉంటుంది. నిజామాబాద్ ప్రాంతానికి చెందిన లోకేష్ ప్రశాంత్‌తో యువతికి అయిదేళ్ల క్రితం పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలోనే యువతిని ప్రేమించానని, పెళ్లి చేసుకుంటానని లోకేష్ ప్రశాంత్ నమ్మించాడు. దీంతో ఇద్దరు కలిసి చెట్టాపట్టాలేసుకొని తిరిగారు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెకు మరింత దగ్గరయ్యాడు. తరుచూ నిజామాబాద్ నుండి నగరానికి వచ్చి ఏకాంతంగా గడిపారు. వారం రోజుల క్రితం యువతి పెళ్లి చేసుకోవాలని కోరగా పెళ్లి చేసుకొనే ఉద్దేశం లేదని, తనపై ఒత్తిడి తీసుకురావద్దంటూ తేల్చిచెప్పాడు. మోసపోయానని గ్రహించిన యువతి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి నిజామాబాద్ పట్టణ ఠాణాకు కేసు బదిలీ చేయనున్నట్లు బంజారాహిల్స్ పోలీసులు తెలిపారు.

లైంగిక దాడి కేసులో నిందితుడికి 20ఏళ్ల జైలు

అత్తాపూర్ మే27 ,ప్రభాతవార్త :

లైంగిక దాడి, ఫోక్సో చట్టం కేసులో నిందితుడికి 20ఏళ్ల జైలు శిక్షను విధిస్తూ ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి తిర్పునిచ్చారు. రాజేంద్రనగర్ సిఐ ముత్తు యాదవ్ వివరాల ప్రకారం...చంద్రయణగుట్ట బండ్లగూడ పరిధిలోని గౌస్ నగర్‌లో ఉండే సయ్యద్ యూసుఫ్ (46) ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. 24-10-2020లో మధ్యాహ్నం రాజేంద్రనగర్‌లోని హైదర్‌గూడలో నివాసం ముందు బాలిక సోదరితో కలిసి ఆడుకుంటుండుగా అటుగా వచ్చిన నిందితుడు వారద్దరిని తన ఆటోలో ఎక్కించుకొని అసభ్యకరంగా ప్రవర్తించి అనంతరం ఇంటి వద్ద వదలేసి వెళ్లాడు. బాలిక జరిగిన ఘటనను తల్లికి వివరించడంతో రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టి ఆధారాలను కోర్టులో సమర్పించగా అత్యాచారం కేసులో నిందితుడు సయ్యద్‌కు బుధవారం ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి దోషిగా నిర్ధారిస్తూ 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు 50వేల జరిమానా బాధితులకు రూ.3లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కేసుల్లో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి ఎసిపి అశోక్ చక్రవర్తి, పిపి వెంకటేశ్వర రెడ్డి, సిడిఓ కృష్ణయ్య, సమన్లు అధికారులు నరసింహు, ఎస్ఐ శివరెడ్డిలను పోలీసులు కమిషనర్ అభినందించారు.

జలమండలి ఎంప్లాయీస్ యూనియన్‌ను గెలిపించాలి

ఎన్నికల ప్రచారంలో మొగుళ్ల రాజిరెడ్డి

హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త: జలమండలి ఉద్యోగ, కార్మికుల భద్రత, సంక్షేమం కోసం పాటుపడే తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్‌ను గెలిపించాలని ఐఎన్‌టియూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ల రాజిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం గండిపేట్ డివిజనల్ కార్యాలయంలో జలమండలి గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికల ప్రచారం మొగుళ్ల రాజిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ జలమండలి కార్మికులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, పదోన్నతులు, ఉద్యోగ భద్రత కోసం నిరంతరం పోరాడతామని తెలిపారు. జూన్ 6వ తేదీ జరగబోయే జలమండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలలో తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ గుర్తు త్రిశూలాలంకు ఓటువేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని, కార్మికుల గళానికి మరింత బలం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, ఐఎన్‌టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి.చంద్రశేఖర్, వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ తెలంగాణ అధ్యక్షులు కూ.రాజిరెడ్డి. టి.జె.ఎం.ఈ.యు. ప్రధాన కార్యదర్శి రాఘవేంద్రరాజ్, నేతలు ఈ చంద్రశేఖర్, సయ్యద్ అక్తర్ అలీ పాల్గొన్నారు.

రైజింగ్ తెలంగాణ సిఎస్ఆర్ అవార్డ్స్‌కు డిజిపికి ప్రత్యేక ఆహ్వానం

రైజింగ్ తెలంగాణ సీఎస్ఆర్ అవార్డ్స్ వేడుకలకు డిజిపీ సి.వి.ఆనంద్‌ను ఆహ్వానిస్తున్న హధ్యాస్ మీడియా, నారి నిర్మాణ్ నాయకులు

ముషీరాబాద్, మే 27, ప్రభాతవార్త: రైజింగ్ తెలంగాణ సిఎస్ఆర్ అవార్డ్స్–2026 వేడుకలకు ప్రత్యేక అతిథిగా డీజీపీ సి.వి.ఆనంద్‌ను ఆహ్వానించారు. ఈ మేరకు బుధవారం నారి నిర్మాణ్ సిఈఓ జన్నాధం మాదిరెడ్డి, హధ్యాస్ మీడియా డైరెక్టర్ పవన్‌కుమార్, అరున్, ఆర్‌పిఐ జనరల్ సెనరకటరీ పేరం శివ నాగేశ్వరగౌడ్, ఆర్‌పిఐ మహిళా విభాగం నాయకురాలు గంగాపురం పద్మ, హధ్యాస్ మీడియా ప్రతినిధులు మరియు సంస్థ సభ్యులు డీజీపీని మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వాన పత్రిక అందచేశారు. తెలంగాణలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా సేవా దృక్పథం మరియు ఆధునిక పోలీసింగ్ వ్యవస్థ బలోపేతానికి డీజీపీ సి.వి.ఆనంద్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. త్వరలో హైదరాబాద్‌లో జరగబోయే ఈ వేడుకల ద్వారా వివిధ పారిశ్రామిక వేత్తలు, మహిళా నాయకులు, స్టార్టప్ వ్యవస్థాపకులు, సామాజిక సేవకులు మరియు ఆటోమొబైల్ రంగ ప్రతినిధులను సత్కరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రైజింగ్ తెలంగాణ భావనకు అనుగుణంగా తెలంగాణ ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయటమే ఈ వేడుకల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ వేడుకలకు సినీ, వ్యాపార, రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన ప్రముఖులు హాజరవుతారని వెల్లడించారు.

మారేడ్‌పల్లి డబుల్‌బెడ్‌రూమ్ ప్రాంతాన్ని మోడల్ కాలనీగా తీర్చిదిద్దేందుకు చర్యలు : ఎమ్మెల్యే శ్రీగణేష్

ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను సన్మానిస్తున్న మారేడ్‌పల్లి 2 బిహెచ్‌కె లబ్దిదారులు

అడ్డగుట్ట,మే 27 ప్రభాతవార్త: మారేడ్‌పల్లిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో నెలకొన్న రోడ్లు,డ్రైనేజీ,మంచినీటి వంటి మౌళిక సదుపాయాలు మెరుగుపర్చి బస్తీలో కమ్యూనిటీ హాల్, మహిళా భవన్,ఓపెన్ జిమ్,గ్రథాలయం,బస్తీ దావఖానలను ఏర్పాటు చేసి నెం 1 మోడల్ కాలనీగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. బుధవారం రెవెన్యూ,మున్సిపల్ అధికారులతో కలిసి ఆయన పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా నివాసం ఉంటున్న లబ్ధిదారులందరికి ఫ్లాట్లు అలాట్ చేయడం జరిగిందన్నారు. ఇంకెవరైనా మిగిలి ఉంటే రెవెన్యూ అధికారులతో సర్వే జరిపి న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మారేడ్‌పల్లి తహశీల్దార్ అసదుల్లాఖాన్, మల్కాగిరి డిప్యూటీ కమీషనర్ దాకూనాయక్, బస్తీ నాయకులు సురవి శ్యామ్ సుందర్ రెడ్డి, సదానంద్ గౌడ్, పిట్ల నాగేశ్, ఉమా శంకర్, సీనియర్ కాంగ్రెస్ నేతలు సి.వైష్ణవి యాదవ్, సి.సంతోష్ యాదవ్,బద్రి యాదవ్, ఆర్.డి.నాగేశ్ యాదవ్, బొట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ


ఎమ్మెల్యే వివేకానంద్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నిజాంపేట్, మే 27, ప్రభాతవార్త
నిజాంపేట్ ఇందిరమ్మ ఫేజ్3 కాలనీ సభ్యులు బుధవారం నిజాంపేట్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ రవికిరణ్ వాకలపూడి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిసి కాలనీలో నెలకొన్న పలు సమస్యలను వివరించారు. ముఖ్యంగా త్రాగునీటి సమస్య కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ వెంటనే పరిష్కారం చేయాలని కోరారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వివేకానంద్ జీఎం వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మహేష్, కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

సభ్యులందరికీ ఆర్థిక ప్రయోజనమే లక్ష్యంగా సహకార సంస్థలు పనిచేస్తాయి

అవగాహన సదస్సులో పాల్గొన్న సహకార యూనియన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకన్న, ఎమ్‌సీహెచ్ఎస్ అధ్యక్షులు డాక్టర్ ఎస్వీ ప్రసాద్.

యూసుఫ్‌గూడ మే 26 ప్రభాతవార్త :
ఒక్కరుగా చేయలేని పని ఏపనైనా కొంత మంది కలిసి సంఘటితంగా సహకార సంఘంగా ఏర్పాటు వల్ల సమిష్టి మేలు జరుగుతుందని సహకార యూనియన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకన్న అన్నారు. మోతీ నగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఆవరణలో సభ్యులకు సహకార సంఘాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాన్ని ఏ విధంగా నడుపుకోవాలి సంఘం బలోపేతానికి అవసరమయ్యే సూచనలు వ్యాపారం అభివృద్ధి పథంలో నడుచుకునే విధంగా సభ్యుల హక్కులు అధికారాలు, సహకార చట్టంలోని ముఖ్య అంశాలు, అకౌంట్స్ నిర్వహణ, ఎన్నికలు మహాజన సభ అదధికారాలు పారదర్శకత నైపుణ్య అభివృద్ధి సుపరిపాలన తదితర అంశాలపై ఆయన సభ్యులకు క్లుప్తంగా వివరించారు. సంఘాల సభ్యుల బాధ్యత, సభ్యులే సంస్థ యజమానులుగా ఉండటం వలన మధ్య దలారుల ప్రమేయం లేకుండా లావాదేవీలలో పరిమిత లాభాపేక్ష నుంచి సభ్యులందరూ ప్రయోజనం పొందుతారని తెలిపారు. అనంతరం ఎమ్‌సీహెచ్ఎస్ అధ్యక్షులు డాక్టర్ ఎస్వీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్కువ వడ్డీకి రుణాలు మంజూరు చేయుటకు సబ్సీడీలు తక్కువ పన్ను విధుంచుట తదితర వెసులుబాటు పొందటం వంటి అవకాశాలు ఉంటాయని తెలిపారు. సహకార సంస్థలు వ్యక్తిగత స్వేచ్ఛ, సామాజిక న్యాయం పరస్పర సహకారంతో పాటు ప్రజాస్వామ్య సూత్రాలను పెంపొందించుకోవచ్చని తెలిపారు. కొంత మంది వ్యక్తులు చేతుల్లోకి ఆర్థిక అధికారం కేంద్రీకృతం అవటం వలన సహకర సంస్థలు వాటిని నిలువరించాలని సూచించారు. సభ్యులందరికీ ఆర్థిక ప్రయోజనమే లక్ష్యంగా సహకార సంస్థలు పనిచేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌సీహెచ్ఎస్ ప్రధాన కార్యదర్శి బి.సీతారామయ్య, కోశాధికారి సీఏఎస్ మూర్తి, ఉపాధ్యక్షురాలు సుధారాణి, సభ్యులు శ్రీనివాస్, రమేష్ అయ్యంగార్, రుక్మిణి పాల్గొన్నారు.

ప్రతి క్రీడా ప్రాంగణాన్ని సదుపాయాలతో అందుబాటులోకి తేవాలి : చైర్మన్ శివసేనారెడ్డి

అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న చైర్మన్ శివసేనారెడ్డి,ఎండి సోనిబాలాదేవి తదితరులు

హైదరాబాద్,మే 27,ప్రభాతవార్త:
రాష్ట్రంలోని అన్ని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థలు వ్యయపోషకంగా ఎదగాలని, అందుకు అవసరమైన సంపూర్ణ మద్దతు అందజేస్తామని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు. ఈమేరకు బుధవారం ఎండీ డాక్టర్ సోనీ బాలదేవితో కలిసి డివైఎస్‌ఓలతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలు కేవలం ఆరంభ శూరత్వంగా మిగిలిపోకుండా, ప్రతి క్రీడా ప్రాంగణాన్ని పూర్తి స్థాయి క్రీడా సదుపాయాలతో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అలాగే జిల్లా క్రీడా ప్రాధికార సంస్థల ఆధ్వర్యంలో ఉన్న స్టేడియాల్లో స్థానికంగా డిమాండ్ ఉన్న క్రీడా అంశాలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అలాగే క్రీడా ప్రాంగణాల్లో అనువైన ప్రదేశాల్లో కమర్షియల్ భవనాల నిర్మాణం చేపట్టి, వాటి ద్వారా ఆదాయం సమకూర్చుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో ప్రజాదరణ పొందిన క్రీడలలో స్పోర్ట్స్ అథారిటీ ద్వారా ఏ విధమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించవచ్చో గుర్తించి ప్రతిపాదనలు పంపాలని కోరారు. అవసరమైన కోచ్‌లు సిబ్బంది నియామకాలకు సంబంధించి ప్రతిపాదనలు పంపితే, వాటిని సమగ్రపరచి ప్రభుత్వ అనుమతితో త్వరితగతిన నియామకాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని జిల్లాల క్రీడాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ఆదేశించారు.ఎండీ డాక్టర్ . సోనీబాలదేవి మాట్లాడుతూ, తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు సంబంధించి జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారులు ఒక ప్రామాణిక ఫార్మాట్ రూపొందించి, పూర్తి సమాచారాన్ని ప్రధాన కార్యాలయానికి సమగ్రంగా పంపించాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు అనిత, రవీందర్, ఇంజనీర్ శ్రీనివాస్, ఎస్టేట్ అండ్ లీగల్ విభాగం,ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

తుకారాంగేట్ అధ్వాన్నంగా ఉన్న రోడ్డు -పట్టించుకోని ఇంజనీర్లు

తుకారాంగేట్ అధ్వాన్నంగా ఉన్న రోడ్డు

కంటోన్మెంట్,మే 27 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్ తుకారాంగేట్ చౌరస్తా నుంచి ముత్యాలమ్మ టెంపుల్‌కు వెళ్లే దారిలో రోడ్డు పూర్తిగా అధ్వానంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరమ్మత్తుల కోసం రోడ్డును తవ్వి నెలల గడుస్తున్నా సంబంధిత ఇంజనీర్లు,కాంట్రాక్టర్లు పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అడ్డగుట్ట బిఆర్ఎస్ నేత బి.నిషాంత్ గౌడ్ తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని ఆయన కోరారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చర్యలు చేపట్టాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

బోయిన్‌పల్లి మార్కెట్ అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో సమస్యలు తెలుసుకుంటున్న మ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,మే 27 ప్రభాతవార్త:
బోయిన్‌పల్లి మార్కెట్ నుంచి అంబేద్కర్ నగర్‌కు వెళ్లేరోడ్డు ఇరువైపులా కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడడంతో పాటు అత్యవసర సమయాల్లో అంబులెన్స్ బస్తీలోకి వెల్లలేని దుస్థితి నెలకొందని,అటువంటి చర్యలు నివారించేందుకు ట్రాఫిక్,లాం అండ్ ఆర్డర్ పోలీసులు తక్షణ చర్యలు చేపట్టాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఆ ప్రాంతాల్లో పోలీస్ అధికారులతో కలిసి పర్యటించి ప్రజా సమస్యలుఅడిగి తెలుసుకున్నారు. రోడ్లకు ఇరువైపుల సీసీ కెమరాలను ఏర్పాటు చేయాలని, అక్రమంగా వెలిసిన దుకాణాలను తొలగించాలన్నారు. అత్యవసరసేవలకు ఆటంకం కలుగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శంకర్‌రాజు, సిఐలు తిరుపతి రాజు, సర్దార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

హనుమంతరావుని కలిసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



అత్తాపూర్ మే27 ,ప్రభాతవార్త :
ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమం మరియు అభివృద్ధి సలహాదారుగా నియమితులైన సీనియర్ నాయకులు వి. హనుమంతరావుని బుధవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హనుమంతరావుకి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వీరిద్దరూ రాష్ట్రంలోని బీసీ సంక్షేమ కార్యక్రమాలు మరియు రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి అంశాలపై కొద్దిసేపు ప్రత్యేకంగా చర్చించుకున్నారు. బీసీల అభ్యున్నతికి హనుమంతరావు అనుభవం ఎంతో దోహదపడుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్మికులకు తక్షణమే జీత భత్యాలు చెల్లించాలి : నర్సింహ్మా

కంటోన్మెంట్ కార్మికులకు జీత భత్యాలు చెల్లించాలని సిఐటియు కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న దృశ్యం

కంటోన్మెంట్,మే 27 ప్రభాతవార్త:
సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు,మిలటరీ సబ్ ఏరియాలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణమే జీత భత్యాలు చెల్లించాలని ఏఐటీయూసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా డిమాండ్ చేశారు. బుధవారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయం వద్ద కార్మికులు చేపట్టిన ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. లేబర్ చట్ట ప్రకారం ప్రతి నెల 7వ తేదీలోపు జీత భత్యాలు చెల్లించాలని నిబంధనలు ఉన్నప్పటికి వాటిని అమలు చేయడం లేదన్నారు. లేబర్ చట్ట ప్రకారం నిబంధనలను పాటించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు అరవిందర్ కుమార్ ద్వివేదికి వినతిపత్రం సమర్పించారు.

29న జర్నలిస్టులకు 'మీడియా-మెడిటేషన్-సొసైటల్ పీస్' పై సదస్సు

సైఫాబాద్, మే 27 ప్రభాతవార్త: మీడియా వింగ్, బ్రహ్మకు మారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 29 శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 'మీడియా- మెడిటేషన్–సొసైటల్ పీస్' అనే అంశంపై సదస్సు జరుగుతుం దని బ్రహ్మకుమారీలు తెలిపారు. ఈ మేరకు బుధవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, ఐ అండ్ పిఆర్ అదనపు కమీషనర్ డి.ఎస్.జగన్, సోమాజీగూడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎస్.విజయ్ కుమార్‌రెడ్డి, పిఆర్ఎస్ఐ హైదరాబాద్ ఛాప్టర్ ఛైర్మన్ డా.కె. యాదగిరి, మీడియా వింగ్ నేషనల్ కో-ఆర్డినేటర్ సుశాంత్, సీనియర్ మెడికల్ సలహాదారు బికె సచిన్ పరబ్ తదితరులు పాల్గొంటారని వివరించారు. ఈ సందర్భంగా రాజయోగిని కులదీప దీదీ తమ అమూల్యమైన అశీస్సులు అందజేస్తారని, బ్రహ్మకుమారి అంజలి జర్నలిస్టులు వత్తిడిల నుంచి విముక్తి చెందడానికి మార్గాలు చెపుతారని, డా.బికె ఉమారాణి రాజయోగ మెడిటేషన్‌పై చక్కటి అనుభూతిని తెలియజేస్తారని ఆమె తెలిపారు.

31న 4కె వాకథాన్



కంటోన్మెంట్,మే 27 ప్రభాతవార్త: సికింద్రాబాద్ ఈస్ట్ మారేడ్‌పల్లిలోని డెక్కన్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 31న 4కె వాకతన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని క్లబ్ మెంబర్ పిట్ల నాగేశ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పోలీస్ కమీషనర్ సుమతి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నట్లు ఆయన తెలిపారు.

విద్యార్థుల భవిష్యత్ దెబ్బతీస్తున్న జీవో-7ను వెంటనే రద్దుచేయాలి

-పిసిసి ఛీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌కు బిసివిద్యార్థి సంఘం వినతి

మహేష్‌కుమార్‌గౌడ్‌కు వినతిపత్రం ఇస్తున్న విక్రంగౌడ్, గుజ్జకృష్ణ, నాగరాజుగౌడ్, ఉదయ్‌నేత, భాస్కర్‌మేరు తదితరులు

హైదరాబాద్, మే 27,ప్రభాతవార్త:
విద్యార్థుల భవిష్యత్తునుదెబ్బతీస్తున్న జీవో ఎంఎస్ నెంబర్–7ను వెంటనే రద్దు చేయాలని, ఇంజనీరింగ్ విద్యలో అమలు చేస్తున్న 10,000 ర్యాంకు నిబంధనను పూర్తిగా ఎత్తివేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాడికొండ విక్రమ్ గౌడ్, బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ డిమాండ్ చేశారు. 2008లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ వర్గాలకు చెందిన లక్షలాది మంది పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం పొందారని పేర్కొన్నారు. అయితే అనంతరం వచ్చిన ప్రభుత్వం కేవలం బీసీ విద్యార్థులకే 10,000 ర్యాంకు నిబంధన విధించడం అన్యాయమని, దీని వల్ల వేలాది మంది విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం10,000 ర్యాంకు నిబంధనను వెంటనే రద్దు చేయాలని కోరారు. అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాలను నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమ చేసే విధానం కారణంగా కళాశాలలు ముందుగానే పూర్తి ఫీజులు వసూలు చేస్తున్నాయని, దీనివల్ల పేద మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అందువల్ల పాత విధానంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రైవేటు యూనివర్సిటీల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో సామాజిక న్యాయం పరిరక్షణ కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ విద్యార్థులకు ప్రైవేటు యూనివర్సిటీలలో కూడా రిజర్వేషన్లు తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిసి విద్యార్థి సంఘం జనరల్ సెక్రెటరీ నాగరాజుగౌడ్, బిసి రక్షక దళ్ చైర్మన్ ఉదయ్ నేత, బిసి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ మేరు, సురేందర్ ముదిరాజ్ బీసీ విద్యార్థి యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 8వ పే కమిషన్‌ను తక్షణమే అమలు చేయాలి : భరణి బానుప్రసాద్

విలేకర్ల సమావేశంలోమాట్లాడుతున్న దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ నేతలు భరణి,శర్మ,ప్రభాకర్ ఆంద్రూ,రాహుఫ్

అడ్డగుట్ట,మే 27 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 8వ పే కమీషన్ వెంటనే అమలు చేయాలని,దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన డిమాండ్లను అమలు చేయాలని ఎంప్లాయిస్ సంఘ్ జాయింట్ జనరల్ సెక్రటరీలు ఎం.భరణి బానుప్రసాద్, షేక్ రాహుఫ్, అధ్యక్షులు ప్రభాకర్ ఆంద్రూ,శ్రీపతి శర్మలు తెలిపారు. బుధవారం ఎంప్లాయిస్ సంఘ్ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల సంఘం ప్రతినిధులు రైల్వేలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులను వివరించి 8వ వేతన సంఘం కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందన్నారు.ఉద్యోగుల కనీస వేతనం 69 వేలకు పెంచాలని నిర్ణయించడం జరిగిందన్నారు.3.83 సరిపోలిక గుణకం అమలు చేయాలన్నారు. రక్షణ శాఖ ఉద్యోగులు ఎంత ముఖ్యమో రైల్వే ఉద్యోగులు కూడా అంతే ముఖ్యమన్నారు. 10 సంవత్సరాలకు ఒక సారి జరిగే వేతన సవరనలో కేంద్రానికి సమర్పించిన డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మె నోటీస్ జారీ చేసి పోరాటం చేస్తామన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఉద్యోగుల సంఖ్య పెంచాలన్నారు. అదనపు కార్యదర్శి సత్యవాని మాట్లాడుతూ రైల్వేలో లోకో పైలెట్ నుంచి ట్రాక్ మెన్ వరకు మహిళలు విధులు నిర్వహిస్తున్నారని,మహిళల స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని సకాలంలో వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. మహిళా లోకో పైలెట్లను, ట్రాక్ మెన్‌లను 5 సంవత్సరాల తరువాత మరో విభాగానికి మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ సంఘ్ నేతలు రుద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సరఫరాను పెంచాలని ఎమ్మెల్యేను కోరిన మణికొండ నాయకులు

మణికొండ డివిజన్‌లో మంచినీటి సరఫరాను పెంచాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కోరుతున్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం.

నార్సింగి, మే 27 ప్రభాతవార్త :
నార్సింగి సర్కిల్ పరిధిలోని మణికొండ, నెక్‌నాంపూర్ డివిజన్‌ల పరిధుల్లో మంచినీటి సరఫరాను పెంచాలని కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కోరారు. బుధవారం మణికొండ మాజీ ఫ్లోర్ లీడర్ కొండకల్ల రామకృష్ణారెడ్డి, శ్రీరాములు, ఏర్పుల కుమార్, నీలేష్‌దూబేలు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ నివాసానికి వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న నీటి ఇబ్బందులను వివరించారు. ఎండల తీవ్రత కారణంగా ఇళ్లల్లోని బోర్లు ఎండిపోయాయని, జల మండలి సరఫరా చేస్తున్న మంచినీరు ప్రజలకు సరిపోవడం లేదని, ట్యాంకర్లపైనే పూర్తిగా ఆధారపడాల్సి వస్తుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ జల మండలి అధికారులకు ఫోన్ చేసి మణికొండ, నెక్‌నాంపూర్ డివిజన్ల పరిధుల్లో మంచినీటి సరఫరాను పెంచాలని, ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని ఆదేశించారు. మరో మూడు వారాలు మెరుగైన నీటి సరఫరా చేస్తే వర్షాలు కురిసి నీటి ఇబ్బందులు తీరుతాయన్నారు. నీటి సమస్య తలెత్తకుండా జల మండలి ఎండితో మాట్లాడి సరఫరా సమయంను పెంచేలా నావంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కాంగ్రెస్ నాయకులకు భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే స్పందన పట్ల నాయకులంతా ఆనందను వ్యక్తం చేశారు. ప్రజల ఇబ్బందులను తొలగించడంలో ఎమ్మెల్యే స్పందించే తీరే ఆయనను ఓటమి లేని నేతగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు ఎన్నుకుంటున్నారని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నాయకులు బాల్‌రెడ్డి, శ్రవణ్ కుమార్, శ్రీపతిరెడ్డి ఉన్నారు.

క్రీడా కాంప్లెక్స్‌లు యువతకు మెరుగైన వేదిక : ఎమ్మెల్యే వివేకానంద్

జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

జీడిమెట్ల, మే 27, ప్రభాతవార్త : తెలంగాణ యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు రాష్ట్రంలో నిర్మిస్తున్న క్రీడా కాంప్లెక్స్‌లు యువతకు మెరుగైన వేదిక అని, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. బుధవారం గాజులరామారం సర్కిల్ పరిధిలోని గాజులరామారం డివిజన్‌లో ఉన్న జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి సందర్శించిన ఎమ్మెల్యే అక్కడ కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవాటు చేయాలనే లక్ష్యంతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. బ్యాడ్మింటన్ కోర్టులు, రన్నింగ్ ట్రాక్, ఫుట్‌బాల్ మైదానం, యోగ సెంటర్ వంటి సదుపాయాలతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో వ్యాయామం చేసుకునేలా కాంప్లెక్స్‌ను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్‌లు నిర్వహించే స్థాయిలో సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి క్రీడాకారులు, సమీప కాలనీల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వెంకట రాములు, డీఈ అనురాగ్, ఏఈ కళ్యాణ్, యూబీడీ సర్కిల్ మేనేజర్ విజయరాణి, పలు సంక్షేమ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గొర్రె మాంసం ఉచిత పంపిణీ అభినందనీయం

కంటోన్మెంట్,మే 27 ప్రభాతవార్త: ముస్లిం కుటుంబాలకు పుర్బానీకి సంబంధించిన గొర్రె మాంసాన్ని ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. బుధవారం బోయిన్‌పల్లి పెన్షన్ లైన్‌లో అజ్వా ఎగ్జాటిక్ ఫామ్ అధినేత మొహమ్మద్ షకీబ్ షరీఫ్ ఆధ్వర్యంలో కర్నాటక నుంచి తెచ్చిన గొర్రెలను ఆయన తిలకించారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి బలవణ్మరణం

చాంద్రాయణగుట్ట, మే 27, ప్రభాతవార్త : ఆర్థిక ఇబ్బందులతో ఒక వ్యక్తి ఉరివేసుకొని బలవణ్మరనానికి పాల్పడిన సంఘటన ఛత్రినాక పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ బి.కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం... లాల్‌దర్వాజా బాలాగంజ్ నివాసి, అవివాహితుడైన డి.చంద్రశేఖర్ (40) బట్టల వ్యాపారం చేస్తుంటాడు. ఇంట్లో ఒంటరిగా నివసిస్తున్నాడు. బుధవారం ఉదయం తన గదిలోని సీలింగ్‌కు తాడుతో ఉరి వేసుకున్నాడు. చంద్రశేఖర్ ఇంట్లోంచి బయటకు రాకపోవటంతో అనుమానం వచ్చిన స్థానికులు బొడుప్పల్‌లో నివసించే సోదరి స్వరూపను సంప్రదించారు. సోదరుని ఇంటికి చేరుకున్న ఆమె అతని గదిలోకి వెళ్ళి చూడగా సీలింగ్‌కు ఉరివేసుకొని కనిపించాడు. దీంతో స్థానికులు ఛత్రినాక పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు చంద్రశేఖర్ మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే తన సోదరుడు చంద్రశేఖర్ ఆత్మహత్య చేసుకున్నాడని స్వరూప పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసును ఎస్సై త్రిమూర్తులు దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వం
సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, శేరిలింగంపల్లి సర్కిల్-49, SLP జోన్: CMC
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
NIT No : 08/EE/CIR-49/SLPZ/CMC/1-2/2026-27 తేది: 27.05.2026
పని యొక్క కేటగిరీ : సివిల్ & ఇతర పనులు. అంచనా మొత్తం (రూ.లక్షలలో) 47.00. బిడ్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: 29.05.2026 మ.3.00గం. 05.06.2026 మ.3.00గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నం.: EE, CIR-49, SLPZ, CMC 9000115410.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-49, CMC.
DIPR.NO. 3154-PP/CL/ADVT/1/2026-27 తేది: 27.05.2026

PUBLIC NOTICE
It is to inform to General Public that my client KANDIKANTI. NANDAKISHORE S/o Late K.Anand Goud, aged about 40 years, Occ: Advocate, R/o 11-4-8/3 (new), 3-110 (old), Road No-6, Sri Venkateshwara Colony, Saroornagar (V) & (M), R.R.District, Telangana State 035, have lost his original Sale Deed Document bearing No.12350/1992 Dt:08-05-1992, registered before SRO Hyderabad East with regard to property i.e., Plot No.13, admeasuring 48.58 Sq.yrds., in Sy.No.27, situated at Saroornagar Village and Mandal, R.R.District, on 30-04-2026 and thereafter a complaint has been lodged by my client before Police station and Sub-Registrar Saroornagar, if anybody founds the same kindly return the same to the undersigned, without returning the same if anybody conducts any transaction with regard to the said original Sale Deed the same is illegal and the said person is liable to be penalized before a court of law.
Hence this Notice.
PULI. MADHURI GOUD
ADVOCATE
Off: 11-4-8/3, Road No-6, Sri Venkateshwara Colony, Saroornagar, RR. District-500035
Cell: 9949732244/9700866976.

IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
S.O.P. NO. 34 OF 2026
Between:
Dadiga Jayanthi and 2 others
...Petitioner
AND
Indian Overseas Bank Rep by its Branch Manager, Chikkadapally Branch, Hyderabad & All Concerned
...Respondents
To,
All Concerned
That the Petitioners No. 1 to 3 are filed the above S. O.P. 34 of 2026 under Section 372 of Indian Succession Act 1890, to grant permission to Declare the Petitioner No. 1 to 3 as successors of Late Dadiga Pradeep Kumar by issuing succession certificate: consequently direct the Respondent No.1 Bank to settle the pensioner benefits on the name of the Petitioner No.1. i.e Dadiga Jayanthi. Against Indian Overseas Bank Chikadpally andAll Concerned and the above S.O.P.34 of 2026, is posted to 08-06-2026. Therefore any person/s having any right or objection they may appear before the Hon'ble Court on 08-06-2026, at about 10.30 A.M. either in person or through an Advocate. Failing which the matter will be decided as per law.
(BY ORDER OF THE COURT)
S. SANTHOSH KUMAR
ADVOCATES
2-108/5/7, Sri Venkateshwara Colony Lane 1-B, Boduppal, M.M. District

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అరుణ్ గుప్తాకు సత్కారం

అరుణ్‌ను సన్మానిస్తున్న ఉపేందర్ రెడ్డి, అంజయ్య గుప్తా

ఎల్‌బి నగర్ మే27,ప్రభాతవార్త :
ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా గౌరిశెట్టి అరుణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన వాసవి కాలనీ ఆర్యవైశ్య సంఘానికి గౌరిశెట్టి అరుణ్ ఎన్నిక కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిరుకా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఆయనను ఘనంగా సంబంధించి, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు అయిత అంజయ్య గుప్తా, తమన్నా శ్రీధర్, వెంకటేశ్వర్లు, జగని రమేష్, బొగ్గారపు వరుణ్ గుప్తా, పేరేశ్వర్ రావ్, గ్రంథి రమేష్, బచ్చు ప్రభాకర్, వెంపటి కృష్ణమోహన్, గందే నరసింహ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

ఎల్‌ఓసిని అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్‌బి నగర్ మే27,ప్రభాతవార్త :
ముఖ్యమంత్రి సహాయనిది నిరుపేదలకు వరం అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సంజీవరెడ్డి పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ జైపూరి కాలనీకి చెందిన చెందిన రుక్మిభాయ్ వెన్నుపూస సంబంధిత ఆరోగ్య సమస్యలతో బాధపడుతుండగా, కుటుంబ ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో వారు ఎమ్మెల్యే సుదీర్ రెడ్డిని సంప్రదించారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే బాధితురాలి వైద్య చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.2 లక్షల ఎల్.ఓ.సీ మంజూరు కాగా, బాధిత కుటుంబ సభ్యుడు రోహిత్ కి బుధవారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మంది నిరుపేదలకు ఆర్థిక సహాయం చేయడం ద్వారా అనేక మంది కుటుంబాలు నేడు సురకితంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంతుల రాజిరెడ్డి, చైతన్యపురి యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ మహిళా నాయకురాలు శైలజ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించుకోవాలి

సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏసిపి రాజా వెంకటరెడ్డి, చిత్రంలో ఇన్ స్పెక్టర్ కుంభం నరసింహ, ఎస్ఐ సంజీవరెడ్డి తదితరులు

మలక్ పేట, మే 27, ప్రభాతవార్త:
సైబర్ నేరాలపై ప్రజల అవగాహన పెంపొందించుకోవాలని మలక్ పేట ఏసిపి రాజా వెంకటరెడ్డి పేర్కొన్నారు. దిల్ షుక్ నగర్ అవంతి పిజి డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఏసిపి రాజా వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలియని లింకులను ఓపెన్ చేయవద్దని, అపరిచితులకు ఆధార్ కార్డు నెంబర్లు, ఓటీపీలను చెప్పవద్దని సూచించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించుకోవడంతోనే మోసాలకు గురికాకుండా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలక్ పేట ఇన్ స్పెక్టర్ కుంభం నరసింహ, ఎస్ఐ సంజీవరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ దేశానికి చేసిన సేవలు ఎనలేనివి: చౌకి రవికుమార్

నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న చౌకీ రవికుమార్, మహ్మద్ గౌస్ తదితరులు

మలక్ పేట, మే 27, ప్రభాతవార్త:
దివంగత మాజీ ప్రధాని నెహ్రూ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని గ్రేటర్ కాంగ్రెస్ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ పేర్కొన్నారు. నెహ్రూ వర్ధంతిని పురస్కరించుకొని గ్రేటర్ కాంగ్రెస్ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్, అజంపుర డివిజన్ సేవాదళ్ అధ్యక్షుడు మహమ్మద్ గౌస్, నాయకులు పందిరి రాము, రాజేష్ పటేల్ తదితరులు నేహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం నెహ్రూ ఎంతో కృషి చేశారన్నారు. నేహ్రు సారథ్యంలో దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఐక్యతకు ప్రతీకగా మల్కాజిగిరి ప్రెస్‌క్లబ్ నిలవాలి

నేరేడ్‌మెట్, మే 27ప్రభాతవార్త :
జర్నలిస్టుల సంక్షేమం పట్ల తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ భవనం పార్లమెంట్ సెగ్మెంట్‌కు తలమానికంగా నిలిచేలా నిర్మించాల్సిన అవసరం ఉందని మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. వాయుపురిలో నిర్మాణంలో ఉన్న మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ భవనాన్ని బుధవారం స్థానిక ప్రజాప్రతినిధులు, జర్నలిస్టు నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోయిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే, భవన నిర్మాణం పూర్తి చేసేందుకు తన వంతుగా రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తానని ప్రకటించారు. జర్నలిస్టుల అభ్యర్థన మేరకు తక్షణ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. జర్నలిస్టులు ఒకతాటిపైకి వచ్చి ప్రెస్ క్లబ్ నిర్మాణాన్ని విజయవంతం చేయాలని సూచించిన ఎమ్మెల్యే, ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా క్లబ్ నిర్మాణం పూర్తయ్యేలా అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అర్హులైన జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్లు అందేలా తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ నాయకులు, స్థానిక బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సెంట్రింగ్ కార్మికుల దీక్షకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే రాశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి మే 27, ప్రభాతవార్త:
గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ అసోసియేషన్ , నేరేడ్మెట్ జోన్ మల్కాజిగిరి ఆధ్వర్యంలో సఫిల్ గూడ చౌరస్తాలో సెంట్రింగ్ కార్మికులు వారి సమస్యలను మరియు వారి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గత కొద్ది రోజులు నిరాహార దీక్ష చేస్తున్నారు. సెంట్రింగ్ కార్మికుల దీక్ష కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అతిథిగా పాల్గొని వారి డిమాండ్ల సాధనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సెంట్రింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మరియు వారి డిమాండ్లపై అసెంబ్లీలో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఉన్నటువంటి భావన నిర్మాణ, మరియు సెంట్రింగ్ కార్మికులకు ప్రతి ఒక్కరికి లేబర్ కార్డు అందేలా ఎమ్మెల్యే కృషి చేస్తానన్నారు. కార్మిక శాఖ, కార్మికుల సంక్షేమ మండలిలో నమోదు చేసుకున్న కార్మికులకు లేబర్ కార్డు ద్వారా లభించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సంక్షేమం కోసం పాటు పాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎవరికి ఏ కష్టం వచ్చినా ఏ ఆపద వచ్చిన నేనున్నానని ప్రజల పక్షాన నిలబడే నిజమైన నాయకుడు మన ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి శేఖర్ రెడ్డి గారు అని సెంట్రింగ్ కార్మికుల సంక్షేమ సంఘం సభ్యులు కొనియాడారు. మర్రి రాజశేఖర్ రెడ్డి ,మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ ,బద్దం పరుశురాం రెడ్డికి కార్మికులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, ఖలీల్, నీలం సతీష్, ఉస్మాన్, సిక్కా ప్రభాకర్ గౌడ్, హేమంత్ పటేల్, బాలకృష్ణ సూరి, ఫరీద్, ఇమ్రాన్,మారుతి ప్రసాద్, శ్రీనివాస్,సాయి ముదిరాజ్, సర్వేశ్, రాజశేఖర్, ఉమేష్, వినీత్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు సెంట్రింగ్ కార్మికులు పాల్గొన్నారు.

రైతులకు పూర్తి న్యాయం చేస్తామని ప్రభుత్వ హామీ : ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

తుర్కయంజాల్, మే 27 (ప్రభాతవార్త)
ఆదిభట్ల సర్కిల్, తొర్రూర్ డివిజన్ పరిధిలోని కోహెడ గ్రామ సర్వే నంబర్ 167/1లో ప్రతిపాదించిన ఫ్రూట్ మార్కెట్ స్థలాన్ని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ పర్యటనలో ఆర్డీవో అనంతరెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ ఎమ్మార్వో సుదర్శన్‌రెడ్డి, మల్కాజ్గిరి సీపీ సుమతి, ఎల్బీనగర్ డీసీపీ అనురాధ, అడిషనల్ డీసీపీ కోటేశ్వర్, ఏసీపీ కాశిరెడ్డి, ఫ్రూట్ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, ఇతర రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. జూన్ 3న ఫ్రూట్ మార్కెట్ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేసింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో అధికారులు వేగంగా పనులు ప్రారంభించారు. అధికారులు స్థలాన్ని పరిశీలిస్తూ మార్కెట్ నిర్మాణానికి అవసరమైన రహదారులు, మౌలిక వసతులు, భవిష్యత్ విస్తరణ అవకాశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ మార్కెట్‌ను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, కోహెడలో ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటువడం ద్వారా ఈ ప్రాంతానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని తెలిపారు. భవిష్యత్‌లో ఇది అంతర్జాతీయ స్థాయి వ్యవసాయ మార్కెట్‌గా రూపుదిద్దుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ మార్కెట్ ద్వారా రైతులు తమ పంటలను నేరుగా విక్రయించుకునే అవకాశాలు పెరుగుతాయని, మధ్యవర్తుల సమస్య తగ్గుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఈ మార్కెట్ కీలకంగా మారుతుందని, కోహెడతో పాటు పరిసర గ్రామాల అభివృద్ధికి ఇది దోహదపడుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు. ఫ్రూట్ మార్కెట్ నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతుల్లో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో ఎమ్మెల్యే స్పందించారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని, వారికి తగిన నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న ఈ ఫ్రూట్ మార్కెట్ భవిష్యత్‌లో తెలంగాణలోనే కీలక వ్యవసాయ వాణిజ్య కేంద్రంగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

రూ.3.10 కోట్లతో ప్రహారీ గోడల నిర్మాణం : పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్ భగాయత్‌లో ప్రహారీ గోడల నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, మే 27 ప్రభాతవార్త : ఉప్పల్ బాగాయత్‌లో ఖాళీ స్థలాల పరిరక్షణకు రూ.3.10 కోట్లతో ప్రహారీ గోడల నిర్మాణం చేపడుతున్నామని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఉప్పల్ భగాయత్‌లో ఖాళీ స్థలాల ప్రహారీ గోడల నిర్మాణం తోపాటు, బోర్ పనులను పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భగాయత్‌లో త్వరలోనే ఎంఎంసీ కార్పొరేషన్ భవన నిర్మాణానికి సి ఎం చేతుల మీదుగా భూమి పూజ చేపడుతామని తెలిపారు. ఇప్పటికే 10 ఎకరాల స్థలం కేటాయించారని, రూ.100 కోట్ల మంజూరు చేశారని తెలిపారు. ఉప్పల్ బాగాయత్ అభివృద్ధికి సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. త్వరలోనే రూ.10 కోట్లతో మల్టీలెవల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, రూ.3.5 కోట్లతో కమ్యూనిటీ హాల్ నిర్మాణంతో పాటు మిగతా అన్ని రకాల అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ఉప్పల్ బాగాయత్‌కు మహర్దశ పట్టనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ కాలనీ నేతలు గోనె అర్జున్‌రెడ్డి, వక్కంటి శ్రీనివాస్‌రావు, బిజ్జుల రవీందర్ రెడ్డి, వంశీచందర్ రెడ్డి, విశ్వనాదజ్, ఈగ సంతోష్ ముదిరాజ్, పూజల ప్రభాకర్, విప్లవ్ రెడ్డి, శివ ప్రసాద్ రావు, రవలి, స్వప్న, సుజాత, సూర్యగోపాల్, చారి, మూర్తి, మనోహర్ రెడ్డి, మహేష్, మురళి, రాఘవేంద్ర రెడ్డి, మల్లికార్జున్, సందీప్, యాదవల్లి రాజు, విప్లవ రెడ్డి, శ్రీనాథ్ రావు, శ్రీధర్ రెడ్డి, వెంకటయ్య, పూజల ప్రభాకర్, సల్ల ప్రభాకర్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి, మంద మురళి కృష్ణారెడ్డి, వర్కల మదన్ గౌడ్, ఖాజా, అలుగుల అనిల్, వెంకటేశ్, బీమ్ సేన్, ఉపేందర్, పి.నాగిరెడ్డి, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొత్త డివిజన్లలో మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా కృషి

-మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

సిసి రోడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టిన సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, మే 27 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలో కొత్తగా ఏర్పాటైన జిహెచ్‌ఎంసి డివిజన్లలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పించడానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని స్థానిక శాసనసభ్యురాలు, మాజీ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని జిహెచ్‌ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్ ప్రశాంతిహిల్స్ డివిజన్ నందిహిల్స్ కాలనీలో రూ.30 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణపు పనులకు అదే విధంగా మీర్‌పేట్ డివిజన్‌లోని ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ కాలనీలో రూ.11.65 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు పనులకు బుధవారం శంకుస్థాపనలు జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సబితారెడ్డి స్థానిక కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, ఆయా కాలనీలవాసులతో కలిసి రోడ్ల పనులకు భూమి పూజ చేసి శ్రీకారం చుట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నూతన డివిజన్లలో అన్ని రకాల మౌళిక సదుపాయాలు ఉండే విధంగా చూస్తామని అన్నారు. దశల వారీగా ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధిని అంచెలంచెలుగా చేసి చూపిస్తామని ఆమె స్పష్టం చేశారు. ప్రారంభించిన అభివృద్ధి పనుల్లో నాణ్యత ఉండే విధంగా చూడాలనీ అదే విధంగా త్వరితగతిన ఆయా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సబితారెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇ హరిణి, ఎఇ సౌమ్య, ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ కాలనీ, నందిహిల్స్ కాలనీ అసోసియేషన్ల అధ్యక్షులు, సభ్యులు, మహిళలు, కాలనీవాసులతో పాటు పలువురు మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి సాయం చేసిన సబితారెడ్డి

ప్రశాంతిహిల్స్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి తిరిగి వెళ్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దివ్యాంగురాలి పట్ల మానవత్వం చాటుకున్నారు. రెండు కాళ్లు లేని అనిత అనే యువతిని ఆప్యాయంగా పలుకరించగా సదరు దివ్యాంగురాలు తనకు ట్రై సైకిల్ ఇప్పించగరా? అంటూ దీనంగా అభ్యర్థించింది. దీంతో స్పందించిన సబితారెడ్డి గంటలోగా బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్‌ను దివ్యాంగురాలి ఇంటికి వచ్చే ఏర్పాటు చేశారు. దీంతో సైకిల్ అందుకున్న అనిత ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

టైర్ పగిలి డివైడర్ పైకి దూసుకెళ్లిన కాంటైనర్

-వెనుక నుండి ఢీకొట్టిన టిప్పర్ లారీ

హయత్ నగర్, మే 27 ప్రభాతవార్త :
టైరు పగిలి అదుపుతప్పిన కంటైనర్ లారీ డివైడర్ పైకి దూసుకుపోగా వెనుక నుండి వచ్చిన టిప్పర్ లారీ కాంటైనార్ ను ఢీకొట్టింది. ప్రమాదంలో టిప్పర్ లారీ డ్రైవర్ డ్రైవర్ కు తీవ్ర గాయాల య్యాయి. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన సంఘటనకు సంబందించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... మెడ్చల్ నుండి ఔటర్ మీదుగా ఆటో నగర్ కు కిరాణా సరుకులతో వెళ్తున్న కంటైనార్ లారీ(ఆర్‌జె 10 జిఎ 8723) బుధవారం తెల్లవారుజామున 4 గంటలకు ఆర్టీసీ కాలనీ సమీపంలోకి చేరుకోగానే లారీ టైరు పగిలిపోయింది. దీంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో వాహనం రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టింది. అదే సమయంలో వెనుకనుండి వస్తున్న టిప్పర్ లారీ (టిజి 07డబ్ల్యు 2459) కంటైనార్ లారీని వెనుక వైపు నుండి ఢీకొట్టింది. ఈ సంఘటనలో టిప్పర్ లారీ ముందు భాగం పూర్తిగా దెబ్బతిన్నది. డ్రైవర్ నవీన్ గాయాలపాలై లారీ క్యాబిన్ లో ఇరుక్కు పోయాడు. ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. విషయం తెలుసుకుని సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, 108 సిబ్బంది నవీన్ ను టిప్పర్ లారీ లోనుండి బయటకు తీసి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు క్రేన్ సహాయంతో రెండు వాహనాలను జాతీయ రహదారి మీద నుండి తొలగించి ట్రాఫిక్ ను క్రమబద్దీకరించారు.

కాంగ్రెస్ జెండాలు మోసిన వారికి తప్పకుండా న్యాయం జరుగుతుంది: నవారు మల్లారెడ్డి

బంగారు బాబును సన్మానిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నేత నవారు మల్లారెడ్డి

సరూర్‌నగర్, మే 27 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ జెండాను ఎన్నో యేండ్లుగా భుజాన మోస్తూ పార్టీకి అంకితభావంతో పని చేస్తూ నిత్యం ప్రజలతో మమేకమయ్యే నాయకునికి ఎప్పటికైనా తప్పకుండా గుర్తింపు లభిస్తుందనీ న్యాయం కూడా జరుగుతుందని బడంగ్‌పేట్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, నాదర్‌గుల్ డివిజన్ అల్మాస్‌గూడ నేత నవారు మల్లారెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆశీస్సులతో ఇటీవల తెలంగాణ వాషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ వైస్ చైర్మన్‌గా నియమితులై బుధవారం బాధ్యతలు చేపట్టిన సీనియర్ నేత బంగారు బాబును ఆయన పలువురు నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భీమిడి చంద్రపాల్‌రెడ్డి, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.1.5 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు

నేరెడ్ మెట్, మే 27:ప్రభాతవార్త
నేరేడ్మెట్ డివిజన్ పరిధిలోని వాయుపురి, డిఫెన్స్ కాలనీ, బృందావన్ కాలనీల అభివృద్ధికి దాదాపు రూ.1.5 కోట్ల నిధులు మంజూరు కావడంతో స్థానికుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సహకారం, మాజీ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి నిరంతర ఫాలోఅప్ ఫలితంగానే ఈ నిధులు మంజూరైనట్లు స్థానిక నాయకులు తెలిపారు. అభివృద్ధి పనులకు సహకరించిన కమిషనర్, జోనల్ కమిషనర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నేరేడ్మెట్ డివిజన్‌లోని వాయుపురి కాలనీలో రూ.48 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను కాలనీ సభ్యులు, పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని స్థానికులు కోరారు. ఇంతకుముందు మొత్తం వాయుపురి కాలనీలో అభివృద్ధి పనుల కోసం దాదాపు రూ.1.2 కోట్ల అంచనాలతో పలుమార్లు కమిషనర్, జోనల్ కమిషనర్‌లకు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. మిగతా రోడ్ల నిర్మాణ పనుల విషయమై కూడా అధికారులతో నిరంతరం చర్చలు కొనసాగిస్తూ త్వరలోనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులు ప్రారంభం కావడానికి నిరంతరంగా ఫాలోఅప్ చేసి కృషి చేసిన మాజీ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డికి వాయుపురి కాలనీ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కాలనీ ప్రతినిధులు, పాల్గొన్నారు.

కళ్యాణపురి కమ్యూనిటిహాల్ నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కాలనీ నేతలు

ఉప్పల్, మే 27 ప్రభాతవార్త : చిలుకానగర్ డివిజన్ కళ్యాణపురి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరుతూ బిఆర్ఎస్ నేత బన్నాల ప్రవీణ్ ఆధ్వర్యంలో పలువురు కాలనీ నేతలు బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్‌లో80 శాతం పనులు పూర్తి చేశామని, మిగిలిన 20 శాతం పనులు కమ్యూనిటీ హాల్స్ సివరేజీ పైప్ లైన్లు ఉన్నాయని తెలిపారు. కళ్యాణపురి వెల్ఫేర్ అసోసియేషన్ అభ్యర్థన మేరకు త్వరలోనే కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కళ్యాణపురి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శివరామరాజు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల వికాస్, ప్రధాన కార్యదర్శి గణేషన్, ఏఎస్ఎన్ మూర్తి, ప్రకాష్ రావు, అశ్వద్ధామత్ అబ్దుల్లా పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి పండిట్ నెహ్రూ చేసిన కృషి ఎనలేనిది

నెహ్రూ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న మిద్దెల జితేందర్

సైదాబాద్, మే 27 ప్రభాతవార్త: భారత దేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగాలలో, విద్యా రంగంలో, వ్యవసాయ రంగంలో ముందుకు తీసుకువెళ్లిన మహానేత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అని అన్నారు. యువత, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఐఐటిలు, ఐఐఎంలు, భారీ పరిశ్రమలు, ఆనకట్టలు, శాస్త్రీయ పరిశోధన సంస్థలు స్థాపించి ఆధునిక భారత నిర్మాణా నికి బలమైన పునాది వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలి

తుర్కయంజాల్ మే 27(ప్రభాతవార్త)
కోహెడ సర్వేనెంబర్ 167/1 లో ఎస్సీ, బీసీలకు సంబంధించిన 260 ఎకరాల భూమిని రైతుల దగ్గర అన్యాయంగా లాక్కొని మార్కెట్ ఏర్పాటు చేస్తున్నారని కోహెడ భూ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని రైతులు అన్నారు. బుధవారం కోహెడలో భూ బాధితులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన హై కోర్టు న్యాయవాదులు మహమ్మద్ హుస్సేన్, నసీబ్ లు మాట్లాడుతూ.. కోహెడ గ్రామంలో గత 70 సంవత్సరాలుగా రైతులు ముత్తాత ల నుంచి భూమినీ సాగు చేసుకుంటున్నారని అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్ నిర్మిస్తున్నామని అధికారులు బలగాలతో మా పేదల భూములను బలవంతంగా లాక్కోవడం అన్యాయమని 150 మంది రైతులకు సంబంధించిన ఈ దళిత , బిసి భూములను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు మాటలు కూడా లెక్కచేయకుండా ఇష్టానుసారంగా భూములను చదును చేసి పనులు ప్రారంభించడంతో రైతులు రోడ్డున పడే పరిస్థితి నెలకొందన్నారు. 1955 , 1958 సంవత్సరాల నుంచి కోహెడ గ్రామానికి చెందిన సాదు రంగయ్య నుంచి సాదు ఈదయ్య పేరు మీదగా రిజిస్టర్ చేసుకోవడం జరిగిందన్నారు. 1992 వరకు కూడా ప్రభుత్వానికి రైతులు పన్నులు కూడా చెల్లించడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి చెల్లించిన పన్నుల పత్రాలు అన్ని మా దగ్గర ఉన్నాయని తెలిపారు. రైతులకు అధికారులు ఈపాస్ బుక్కులు ఇవ్వకపోవడంతో రైతులు 2025 సంవత్సరంలో కలెక్టర్, ఆర్డీఓ, ఎమ్మార్వో అధికారులపై హైకోర్టులో కంటెంట్ కేసును వేయడం జరిగిందన్నారు. జూన్ 3 నిర్వహించే అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్ సభను ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకొని తీరుతామని నువ్వు బాధితులు హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు సాదు రాములు, సాదు యాదగిరి, సాదు కృష్ణ, బుద్ద జంగయ్య, బుద్ద ఆగమయ్య, సాదు మహేష్, సాదు దానయ్య, పంది సతీష్, శీలం అంగత్, రైతులు పాల్గొన్నారు.

హస్తినాపురం డివిజన్‌లో ఎస్ఐఆర్ అంశంపై సమావేశం

వనస్థలిపురం. మే.27.ప్రభాతవార్త
ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ బిజెపి అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్ అధ్యక్షతన ఎస్ఐఆర్ అంశంపై ముఖ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్ఐఆర్ రాష్ట్ర కోకన్వీనర్ ప్రదీప్, జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్పాల్ గౌడ్ , వివిధ క్షేత్ర ప్రముఖులు హాజరై ఎస్ఐఆర్‌కు సంబంధించి పార్టీ శ్రేణులు చేపట్టవలసిన కార్యక్రమాలు, ప్రజల్లో అవగాహన కల్పించే విధానం, క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన చర్యలపై సమగ్రంగా దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ప్రతి బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అధ్యక్షత వహించిన డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి నాయకుడు కట్టుబాటుతో పనిచేయాలని తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా అన్ని బూతులలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తూ కార్యకర్తలకు నిరంతర మార్గదర్శనం అందిస్తామని పేర్కొన్నారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీని డివిజన్‌లో మరింత బలంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీదేవి రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్ , బీజేపీ సీనియర్ నాయకులు బొగ్గుల మాధవ రెడ్డి, నరేష్ యాదవ్ , డివిజన్ జనరల్ సెక్రటరీ గౌని వెంకటేష్ గౌడ్ , అమర్నాథ్ రెడ్డి , సీనియర్ నాయకులు విజయశ్రీ , కిరణ్ రెడ్డి , డివిజన్ కమిటీ సభ్యులు, బి.ఎల్.ఏ2 సభ్యులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జులు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు : రాజేష్

చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ములకపల్లి రాజేష్, ఆకిటి ఆగంరెడ్డి తదితరులు

ఉప్పల్, మే 27 ప్రభాతవార్త : చిలుకానగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పనకు తగు చర్యలు తీసుకుంటున్నామని చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఆకిటి ఆగంరెడ్డి తదితరులతో కలిసి పాఠశాలను సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో వసతుల పరిశీలించి తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమవుతున్నాయని, విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. ఉపాధ్యాయుల కృషితో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని, దీంతో విద్యార్థులు కార్పొరేట్ స్థాయిలో పోటీపడి రాణిస్తున్నారని అన్నారు. పాఠశాల సమస్యలను కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు వచ్చేలా విద్యార్థులను తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయుడిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జీ అకిటి ఆగం రెడ్డి, అమరేశ్వరి, నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్ , గండికోట గణేష్, దుండగుల శంకర్, పస్తం, శ్రీరాములు, అమర్, పల్లాటి దేవిడ్, రాంచర్ల బలరాం, పల్నాటి కిష్టయ్య, మారపాక నాగయ్య, సత్యం ,జగదీష్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ పోలీస్ పటేల్ సామల పాపిరెడ్డి వర్ధంతి

విశేష అన్నదానం చేసిన సామల రంగారెడ్డి, సామల జనార్ధన్‌రెడ్డి కుటుంబాలకు చేతులెత్తి మొక్కుతున్న మాతృదేవోభవ అనాథలు, అభాగ్యులు

సరూర్‌నగర్, మే 27 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ జరిగిన తర్వాత తొలినాళ్లలో బాలాపూర్ గ్రామ పోలీస్ పటేల్‌గా సేవలందించిన స్వర్గీయ సామల పాపిరెడ్డి 62వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. నాడు దేశ ప్రధానిగా పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులుగా నీలం సంజీవరెడ్డి, దామోదరం సంజీవయ్యలు ఉన్న కాలంలో సామల పాపిరెడ్డి బాలాపూర్ పోలీస్ పటేల్‌గా పని చేశారు. అయితే 1964 మే 26న స్వర్గస్తులైన పాపిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాపిరెడ్డి కుమారులు సరూర్‌నగర్ మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షుడు, బాలాపూర్ మాజీ పోలీస్ పటేల్ సామల రంగారెడ్డి, మాజీ పట్వారీ, కేంద్ర రక్షణ పరిశోధన సంస్థల ఎంఇఎస్ బిల్డర్స్ అసోసియేషన్ మాజీ ఛైర్మన్ స్వర్గీయ సామల జనార్ధన్‌రెడ్డి కుటుంబీకుల ఆధ్వర్యంలో నాదర్‌గుల్‌లోని మాతృదేవోభవ అనాథాశ్రమంలో 150 మంది మతిస్థిమితం లేని అభాగ్యులకు విశేష అన్నదానం చేసి పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సామల రంగారెడ్డి మాట్లాడుతూ తల్లి దండ్రులకు మించిన శ్రేయోభిలాషులు గానీ దైవం గానీ మరెవరూ ఉండరని అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉం టూ తల్లిదండ్రులను గౌరవిస్తూ వారిని సేవించాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం తమ తండ్రి స్మారకార్థం సేవా కార్యక్రమాలను తలపెట్టామని ఆయన వెల్లడించారు.

హైడ్రా అధికారులతో కలిసి పెద్ద చెరువును పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు



బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన భార్గవ్ తేజని బిన్ రెడ్డి కార్పొరేటర్ లచ్చి రెడ్డి మరియు బీజేపీ నాయకులు సన్మానించి శుభాకాంక్షలు తెలపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చంద్ర యాదవ్ , సుధీర్ , శబరి , కౌశిక్ మహర్షి , రాజేష్, అభిషేక్, పండు, అభి తదితరులు పాల్గొన్నారు.